# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 112 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 24 - ఏప్రిల్ - 2025


## బీజేపీ నేత పరువు నష్టం కేసు..

# హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం కేసు కొట్టివేయాలని అభ్యర్థన
- ఎన్నికల ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు వేసిన దావా
- కోర్టు హాజరు నుంచి మినహాయింపు, మధ్యంతర ఉత్తర్వులు కోరిన సీఎం
- పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం




హైదారాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని

## రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్సీ కవిత




- తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా కీలకంగా పనిచేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.
- ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు.
- పెద్దపల్లి జిల్లాలో గురువారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చి పోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మిగతా..2లో

## తెలంగాణ భవన్

# జనతా గ్యారేజ్‌లా మారింది..

## కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు




- తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.
- బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు.
- వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు

హైదరాబాద్: అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు

## సినిమాలపై పవన్ కల్యాణ్

# సంచలన నిర్ణయం..




- ★ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు.
- ★ త్వరగా షూటింగ్ పూర్తి చేసే వచ్చే నెలలో రిలీజ్ చేసేందుకు ప్రాణాళికలు సిద్ధం
- ★ పవన్ కల్యాణ్ నటించాల్సిన పాత్రలు మాత్రమే బ్యాలన్స్ ఉండడంతో ఆయన డేట్స్ కోసం నిర్మాతలు ఎదురుచూస్తున్నారు.

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# అమరావతికి మద్దతివ్వండి

- అమరావతిలో క్వాంటమ్ విలేజ్ దేశంలోనే తొలిసారి
- హైటెక్ సిటీని తలదన్నేలా ఐకానిక్ బిల్డింగ్
- చరిత్రలో నిలిచిపోయేలా నిర్మించడానికి అండగా ఉండండి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- జగన్ హయాంలోని మద్యం కుంభకోణం గురించి ప్రస్తావన?
- కర్నూలులో హైకోర్టు బెంచ్, పోలవరం-బనకచర్లకు సాయం
- అమెరికా సుంకాల నుంచి ఆక్వా రైతులను కాపాడండి
- కేంద్ర మంత్రులకు చంద్రబాబు వినతులు



**అమరావతి**

**రాజధాని నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు కేంద్ర మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు అమిత్ షాతో భేటీ అయ్యారు. జల జీవన్ మిషన్, పోలవరం లింక్ ప్రాజెక్ట్, ఆక్వా రైతుల సమస్యలపై కేంద్ర మంత్రులతో విస్తృతంగా చర్చించారు.**

న్యూఢిల్లీ, : అమరావతిలో రాజధాని నిర్మాణం శరవేగంగా పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ మే 2న ప్రారంభించనున్న రాజధాని నిర్మాణం చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. మంగళవారం అమిత్ షాతో పాటు కేంద్ర

## మద్యం స్కాంలో బిగ్ బాస్ బండారం

# బయటపెడతాం




- మద్యం స్కాంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర
- జగన్ పాలనలో రాష్ట్రాన్ని స్కాములకు కేంద్రంగా మార్చారని ఎద్దేవా
- ఆడబిడ్డల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు.
- దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది పేర్ని నాని వ్యవహారమని మంత్రి ఎద్దేవా

## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు: వాన్స్




- ★ పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీకి అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఫోన్ కాల్
- ★ దాడిని తీవ్రంగా ఖండించి, మృతులకు సంతాపం తెలిపిన వాన్స్
- ★ ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో భారత్‌కు అన్ని విధాల సహాయం చేస్తామని అమెరికా హామీ
- ★ అంతకుముందే మోదీతో ఫోన్లో మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్
- ★ దాడి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేసిన ప్రధాని మోదీ

## ఉగ్ర ఘటనపై భారత్ వరుస సమీక్షలు..

# బెంబేలెత్తిపోతున్న పాక్

- భారతదేశం మునుపటిలాగా సరిహద్దు ఉగ్రవాదులను నిర్మూలించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించగలదని
- ఉగ్రవాదానికి మనం తలొగ్గబోమని ఆయన స్పష్టం
- మోదీ చర్య పాకిస్తాన్ కు ప్రత్యక్ష హెచ్చరికగా భావిస్తున్నారు.
- ముగ్గురు సైన్యాధిపతులు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.
- అక్కడి పర్యటనను రద్దు చేసుకుని మోదీ వెంటనే భారతదేశానికి తిరిగి వచ్చారు.



ఢిల్లీ: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత కేంద్రప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో భారత్-పాకిస్తాన్ మధ్య ఏదో పెద్ద విషయం జరగబోతోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. గత 4 గంటల్లో జరిగిన నాలుగు ప్రధాన చర్యల ద్వారా ఈ భయాలు మరింత బలపడ్డాయి. భారతదేశం మునుపటిలాగా సరిహద్దు ఉగ్రవాదులను నిర్మూలించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించగలదని చెబుతున్నారు. 2016 2019లో ఉగ్రవాద దాడుల తర్వాత మిగతా..2లో

## బార్డర్‌లో వార్ టెన్షన్!

# పహెల్గం ఎటాక్ తర్వాత పాక్ కుయుక్తులు




జమ్మూకశ్మీర్ : జమ్మూకశ్మీర్‌లోని పహెల్గంలో పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబాకు ప్రాక్సీ సంస్థ టీఆర్ఎఫ్ (ది రెసిస్టెన్స్ ఫ్రంట్) ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంపై భారతీయులు భగ్గుమంటున్నారు. ఈ ఉగ్రదాడికి బాధ్యులైన వారిని వదిలిపెట్టవద్దని దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడిని ఈ ప్రపంచ దేశాలు సైతం ఖండిస్తున్నాయి. ఉగ్రవాదులను పట్టుకునేందుకు భారత భద్రత బలగాలు జమ్మూకశ్మీర్ లోని అన్ని ప్రాంతాలను జల్లెడ పడుతుంటే మరోవైపు పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలు చేస్తున్నది. మిగతా..2లో

- ఈ ఉగ్రదాడికి బాధ్యులైన వారిని వదిలిపెట్టవద్దని దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.
- భారత సరిహద్దుల వెంట పాకిస్తాన్ భారీగా సైన్యాన్ని మోహరిస్తోంది.
- ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంపై భారతీయులు భగ్గుమంటున్నారు.
- ఉగ్రవాదులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఈ దాడి వెనుక ఎవరు ఉన్న వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు...

- ఒంగోలులో నిన్న టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య
- నేడు అమ్మనబ్రోలు గ్రామానికి వచ్చిన చంద్రబాబు
- వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు పరామర్శ

ఒంగోలులో నిన్న రాత్రి హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు

# హంతకులకు మాస్ వార్నింగ్

మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చేరుకున్న సీఎం, వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది. అమ్మనబ్రోలుకు చేరుకున్న ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల



## మద్యం స్కాంలో బిగ్ బాస్
# బండారం బయటపెడతాం

అమరావతి : మద్యం స్కాంలో బిగ్ బాస్ బండారం బయటపెడతామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని స్కాములకు కేంద్రంగా మార్చారని ఆయన మండిపడ్డారు. జగన్ రెడ్డికి అడ్డగోలుగా సహకరించిన వారంతా జైలు పాలవ్వడం తథ్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మద్యం స్కాం వెనుక పెద్ద రాకెట్ ఉందని విజయసాయి బయటపెట్టారని తెలిపారు. స్కాముల్ని కప్పిపుచ్చుకోవడానికే గోవుల మరణాల డ్రామా అని మంత్రి దుయ్యబట్టారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం:మంత్రి జగన్ పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఒక్కో ఇటుక పేర్చి బాగు చేస్తున్నామన్నారు. వైఎస్సార్సీపీ అరాచకం కారణంగానే అమరావతి, పోలవరం నిర్మాణ వ్యయం అమాంతం పెరిగిందని విమర్శించారు. ఆడబిడ్డల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. దాడులు, హత్యాయత్నాలు చేసినోళ్లకు పదవులిచ్చిన ఘనత జగన్ రెడ్డిదని విమర్శించారు. దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది పేర్ని నాని వ్యవహారమని మంత్రి ఎద్దేవా చేశారు. పేదల బియ్యం గురించి ప్రశ్నిస్తే మట్టి దోపిడీ అంటూ హడావుడి చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. మట్టి దోపిడీ ఎవరి హయాంలో జరిగిందో ప్రజల్ని అడిగి తెలుసుకుందామని సవాల్ చేశారు. ఫిషింగ్ హార్బర్, బందరు పోర్టు పనులు ప్రారంభించింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం అజెండాగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మచిలీపట్నంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా మచిలీపట్నంలో పేదరికాన్ని నిర్మూలిస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో సంఘు విద్రోహ శక్తులకు స్థానం లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## సినిమాలపై పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం..

ఈ నేపథ్యంలో ఆయన చేస్తున్న లన్ని వాయిదాల మీద వాయిదాల పడుతున్నాయి. ల్లో పవన్ కల్యాణ్ నటించాల్సిన పాత్రలు మాత్రమే బ్యాలన్స్ ఉండడంతో ఆయన డేట్స్ కోసం నిర్మాతలు ఎదురుచూస్తున్నారు. ఆయన ఎప్పుడు ఫ్రీ అవుతారో.. ఎప్పుడు వచ్చి షూటింగ్ పూర్తి చేస్తారో అని ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా తాను చేయబోయే నిర్మాతలు ఏఎం రత్నం, మైత్రీ మూవీ మేకర్స్, డీవీవీ దానయ్యతో పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. వీలైనంత త్వరగా పెండింగ్‌లో ఉన్న ల షూటింగ్ పూర్తి చేస్తానని నిర్మాతలకు పవన్ కల్యాణ్ చెప్పినట్టు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ మొదటగా హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. త్వరగా షూటింగ్ పూర్తి చేసే వచ్చే నెలలో రిలీజ్ చేసేందుకు ప్రాణాళికలు సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. అయితే ఈ హరిహర వీరమల్లు కరోనా ముందు మొదలు కాగా ఇప్పటి వరకు చాలా సార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఫస్ట్ ఈ ను పూర్తి చేసి మిగతా ల షూటింగ్ స్టార్ట్ చేయాలని పవన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే కాకుండా పవన్ ఇంకా రెండు ల షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్‌తో పాటు, ఓజీ షూటింగ్ కూడా పవన్ పూర్తి చేయాల్సి ఉంది. కాబట్టి వారికి కూడా జులై నుంచి డేట్స్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత ఆయన లకు గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది.

## బీజేపీ నేత పరువు నష్టం కేసు..
## హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!

రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు
## అర్పించిన చంద్రబాబు... హంతకులకు మాస్ వార్నింగ్

పలువురు శాసనసభ్యులు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. వారు కూడా వీరయ్య చౌదరి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని వెల్లడించారు. కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని, 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులు... వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఇంత ఘోరానికి పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని, తద్వారా వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తామని చెప్పారు. వీరయ్య చౌదరి ఎంతో సమర్థుడైన నాయకుడని, పార్టీకి ఎన్నో సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. లోకేశ్ తో పాటు పాదయాత్రలో 100 రోజుల పాటు తిరిగాడని గుర్తు చేసుకున్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి... పిలిస్తే పలికే నేత వీరయ్య... ఇలాంటి వ్యక్తిని చంపేశారని, నిందితులను వదిలిపెట్టే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు. నిందితులు ఎంత తెలివైనవాళ్లు అయినా ఎక్కడో ఒక చోట క్లూస్ వదిలిపెడతారని, వారు ఎక్కడున్నా గాలించి పట్టుకుంటామని అన్నారు. హంతకుల కోసం 12 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. ఈ మండలంలో టీడీపీకి 10 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందంటే వీరయ్య చౌదరి సత్తా ఏంటో అర్థమవుతుందని అన్నారు. ఇటువంటి మంచి నాయకుడ్ని కోల్పోవడం బాధ కలుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి ఘోరాలు జరుగుతుండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిక... మీరు కూడా కాలగర్భంలో కలిసిపోతారు జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు. కార్యకర్తలు భయపడొద్దని, ఓ కుటుంబ పెద్దగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నేర రాజకీయాలు చేసే పరిస్థితి కనిపిస్తోందని, అలాంటి వారిని అందరినీ తుదముట్టించే వరకు ఈ పోరాటం ఆగదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు: వాన్స్

ఢిల్లి : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ బుధవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ హేయమైన దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాన్స్, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఆగ్రాలో ఉన్న వాన్స్.. ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడుతూ, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో భారత ప్రజలకు అమెరికా అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో అవసరమైన పూర్తి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్‌ల మద్దతు, సంఘీభావ సందేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ దాడిపై సంతాపం తెలిపారు. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్, సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నిలుస్తాయని ఉద్ఘాటించారు. ఈ పిరికిపంద చర్యకు పాల్పడిన వారిని, దాని వెనుక ఉన్న శక్తులను కఠినంగా శిక్షించడానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## భూభారతి చట్టం... ప్రజలకు చుట్టం

యాదాద్రి, వలిగొండ, : భూ భారతి చట్టం.. ప్రజలకు చుట్టం అని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీవాసరెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండలో భూభారతి(ఆర్‌వోఆర్) చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు.

ధరణితో భూములను లాక్కున్న వారిపై చర్యలు

ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటుందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటువంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రొసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.

## ఉగ్ర ఘటనపై భారత్ వరుస సమీక్షలు.. బెంబేలెత్తిపోతున్న పాక్

మొదటి పేజి తరువాయి

భారతదేశం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. రెండు సర్జికల్ దాడుల్లో 500 మందికి పైగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హతమయ్యారు.

1. హోం మంత్రి షా ఉన్నత స్థాయి సమావేశం

ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా కశ్మీర్ లోయకు చేరుకున్నారు. అమిత్ షా స్వయంగా మొత్తం విషయాన్ని పరిశీలిస్తున్నారు. కాశ్మీర్‌లో, అమిత్ షా మనోజ్ సిన్హా, సీనియర్ ఆర్మీ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం తరువాత, ఎవరినీ వదిలిపెట్టబోమని అమిత్ షా హెచ్చరించారు. ఉగ్రవాదానికి మనం తలొగ్గబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘటన స్థలాన్ని అమిత్ షా స్వయంగా పరిశీలించారు. లోయ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తదుపరి వ్యూహాన్ని సిద్ధం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారు.

2. ప్రధాని మోదీ సౌదీ పర్యటన రద్దు

పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ సమయంలో సౌదీలో ఉన్నారు. అక్కడి పర్యటనను రద్దు చేసుకుని మోదీ వెంటనే భారతదేశానికి తిరిగి వచ్చారు. నివేదిక ప్రకారం, ప్రధాని పాకిస్తాన్ గగనతలం ద్వారా కాకుండా వేరే మార్గం ద్వారా ఢిల్లీకి వచ్చారు. మోదీ చర్య పాకిస్తాన్ కు ప్రత్యక్ష హెచ్చరికగా భావిస్తున్నారు. ప్రధానమంత్రి ఢిల్లీలో భద్రతపై కేబినెట్ కమిటీ



సమావేశాన్ని నిర్వహించారు. భద్రతపై కేబినెట్ కమిటీ అత్యున్నత స్థాయి కమిటీ. ఇందులో భద్రతకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు.

3. త్రివిధ దళాలతో రక్షణ మంత్రి భేటీ

పహల్గామ్ సంఘటన తర్వాత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ సైన్యాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ముగ్గురు సైన్యాధిపతులు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దీని అర్థం ప్రభుత్వం తదుపరి చర్య కోసం ఏ నిర్ణయం తీసుకున్నా, దానిని సులభంగా అనుసరించవచ్చు. చివరిసారిగా పాకిస్తాన్‌లో వైమానిక దళం సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. వైమానిక దళ కమాండర్ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి ప్రవేశించి రెండు వేర్వేరు సర్జికల్ స్ట్రైక్స్‌లో 500 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చారు.

4. పాకిస్తాన్‌లో భయానక వాతావరణం

పాకిస్తాన్‌లో భయానక వాతావరణం నెలకొంది. భారతదేశం దాడి చేస్తే, ఇక్కడి అన్ని పార్టీలు కలిసి దానిని వ్యతిరేకిస్తాయని పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి చౌదరి ఫవాద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫవాద్ కంటే ముందు, పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఈ దాడిలో పాకిస్తాన్ పాత్ర లేదని అన్నారు. ఉపగ్రహ నివేదిక ప్రకారం, పాకిస్తాన్ వైమానిక దళ విమానాలు రాత్రంతా పాకిస్తాన్ సరిహద్దు చుట్టూ చురుగ్గా ఉన్నాయి. నిఘా సమాచారాన్ని సేకరించడానికి పాకిస్తాన్ రెండు యుద్ధ విమానాలను మోహరించింది.

## తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌లా మారింది.. కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో



పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె%ొ% ఆయన మాట వినాలని ప్రజలు ఉత్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## బార్డర్‌లో వార్ టెన్షన్! పహెల్గం
# ఎటాక్ తర్వాత పాక్ కుయుక్తులు

మొదటి పేజి తరువాయి

దీంతో భారత్-పాక్ సరిహద్దులో వార్ టెన్షన్ నెలకొన్నది. భారత సరిహద్దుల వెంట పాకిస్తాన్ భారీగా సైన్యాన్ని మోహరిస్తోంది. కరాచీలో ఉన్న యుద్ధ విమానాల్లో కొన్నింటిని లాహోర్, రావల్పిండికి, మరికొన్నింటిని కశ్మీర్ సరిహద్దుల వైపు తరలిస్తోంది. పాక్ యుద్ధ విమానాల తరలింపు విషయాలను పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

: సీఎంను నరికి బ్యాగులో కుక్కుతాను : సిద్ధ రామయ్యకు బెదిరింపు మెయిల్స్

కేంద్ర కేబినెట్ అత్యవసర సమావేశం!

పాకిస్తాన్ కవ్వింపు చర్యల నేపథ్యంలో భారత త్రివిధ దళాధిపతులు కశ్మీర్‌లోని పలు ప్రాంతాలు, ఎల్‌వోసీ వద్ద భద్రతా దళాలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. మరోవైపు పహెల్గాం



ఉగ్రదాడిని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ దాడికి పాల్పడింది పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోక సంస్థ కావడంతో పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రధాని మోడీ ఉన్నతాధికారులతో భేటీ నిర్వహించగా. ఇవాళ సాయంత్రం 6 గంటలకు కేంద్ర కేబినెట్ అత్యవసర సమావేశం కాబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు కేబినెట్ మంత్రులు అత్యవసరంగా ఢిల్లీకి చేరుకోవాలని పీఎంవో ఆదేశాలు ఇచ్చింది. పాక్ విషయంలో విదేశాల సహకారం, రక్షణ ఆయుధాల అవసరంపై ఈ భేటీలో కీలకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యల్లో భాగంగా అందరి దృష్టి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పైనే అందరి చూపు ఉంది.

గుండెలు పగిలేలా ఏడ్చిన నవ వధువు.. యావద్దేశాన్ని కన్నీరు పెట్టిస్తున్న వీడియో

మతం టార్గెట్‌గా దాడి: రాజ్‌నాథ్ సింగ్

పహెల్గాం దాడికి అతి త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారత్‌ను ఎవరూ భయపెట్టలేరని, ప్రపంచం ఆశ్చర్యపోయే రీతిలో త్వరలోనే జవాబిస్తామన్నారు. పహెల్గాం దాడి పిరికిపంద చర్య అని, ప్రత్యేకంగా ఒక మతాన్ని లక్ష్యంగా ఈ ఉగ్రదాడి జరిగిందన్నారు. ఉగ్రవాదులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఈ దాడి వెనుక ఎవరు ఉన్న వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# అమరావతికి మద్దతివ్వండి

మొదటి పేజి తరువాయి

సందర్భంగా చంద్రబాబును అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక నిర్ణయాలతో రాజధాని నిర్మాణం ఐదేళ్లు వెనక్కు వెళ్లిందని, ఈ పరిస్థితిని సరిదిద్ది ఏపీ ప్రజలకు ఒక భవ్యమైన రాజధానిని త్వరితగతిన నిర్మించేందుకు కేంద్రం పూర్తి మద్దతునివ్వాలని కోరారు. రాష్ట్రాన్ని గాడినపెట్టేందుకు గత 10 నెలల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన అమిత్ షాకు వివరించారు. కాగా, జగన్ హయాంలో పెద్దఎత్తున జరిగిన మద్యం కుంభకోణం గురించి కూడా చంద్రబాబు ఆయనకు వివరించినట్టు తెలిసింది. దీనితో పోలిస్తే ఢిల్లీ మద్యం కుంభకోణం చాలా చిన్నదని, దాని ద్వారా వచ్చిన అక్రమ ఆదాయాన్ని అనేక రకాలుగా మళ్లించారని ఆయన చెప్పినట్టు సమాచారం.

### కేంద్ర మంత్రులతో భేటీ

జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు చర్చించారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర అటల్ భూజల్ యోజనపైనా కేంద్రమంత్రితో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో సీఎం సమావేశమయ్యారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కాగా, ఏపీలోని ఆక్వా రైతులను ఆదుకోవాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అమెరికా సుంకాల కారణంగా ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు. సీఫుడ్‌పై విధించిన 26శాతం సుంకాలు ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని వివరించారు. అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు టీడీపీ ఎంపీలు ఉన్నారు.

## రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు. గులాబీ జెండా 25 ఏండ్ల చరిత్రను యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. ప్రతి ఏటా ప్లీనరీలు జరుపుకుంటున్నా.. ఈ రజతోత్సవ సభ ప్రత్యేకమైందని తెలిపారు. గత 25 ఏళ్లుగా ఉద్యమ, బీఆర్ఎస్ పాలనా కాలాన్ని ప్రజలంతా నెమరేసుకునేలా ఈ సభ ఉండబోతుందని చెప్పారు. ఈ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతిఒక్కరూ వరంగల్ సభకు రావాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా, తెలంగాణ కుంభమేళాగా సభ జరగనుందని చెప్పారు. పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు వడ్లు తడిసి, మామిడికాయలు రాలి రైతులు నష్టపోతుంటే ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలకు రైతులు



నష్టపోతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందజేశామని గుర్తుచేశారు. మరి కాంగ్రెస్ పార్టీ రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గ్రూప్-1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. జిల్లాకో పెట్రోల్ బంక్‌తో వచ్చే లాభమేమీ లేదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు జై తెలంగాణ అనలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ వచ్చాక కూడా జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి ఉండటం, మంత్రివర్గం ఉండటం మన దురదృష్టమని వ్యాఖ్యానించారు. జై సోనియమ్మ అనుడే తప్ప జై తెలంగాణ వాళ్ల నోటిలోనుంచి రాదని విమర్శించారు. ఆ మాట రానంతసేపు వాళ్లు తెలంగాణ గురించి ఆలోచించరని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లాభాల వాటాలో సగం డబ్బులు ఇచ్చి కార్మికులను మోసం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. వాళ్లను చూస్తుంటే ఇంటిపనికైనా, ఒంటిపనికైనా మనోడు ఒక్కడు ఉండాలని అనిపిస్తుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు...



బచ్చన్నపేట: జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కుమార్తె వివాహం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, ఇజ్జగిరి రాములు, మట్టి బాలరాజ్,వెంకట్ గౌడ్, నిమ్మకరుణాకరరెడ్డి,ఇస్మాయిల్ ,చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, వంచ వెంకటరెడ్డి, నల్ల మహేందర్, జంగిటి సిద్ధులు, మ్యకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలోనే అరుదైన రికార్డ్.. టెన్త్ ఫలితాల్లో ఒక విద్యార్థినికి 600/600 మార్కులు..



హైదరాబాద్: 10వ తరగతి 2025 పబ్లిక్ పరీక్ష నేడు ఫలితాలు విడుదలయ్యాయి. చరిత్రలోనే మొదటి సారి కాకినాడకు చెందిన నేహాంజని అనే విద్యార్థిని 600 మార్కులకు 600 మార్కులు సాధించి సంచలనం సృష్టించింది. కాకినాడలోని ఓ ప్రముఖ ప్రైవేట్ పాఠశాలలో ఆమె చదువుకుంది. అలాగే ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అమ్మాయి 598 మార్కులు సాధించింది. పల్నాడు జిల్లా ఒప్పిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన పావని చంద్రిక 598 మార్కులు సాధించింది. దీంతో హెచ్ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు. ఈ ఏడాది మొత్తం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారు, ఫలితంగా 81.14% ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఫలితాలను

## భయం భయం.. జమ్మూను వీడుతున్న పర్యాటకులు..



హైదరాబాద్: పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి జమ్మూకశ్మీర్ పర్యాటక రంగానికి తీవ్ర నష్టం కలిగించింది. ఈ ఘటనలో 26 మంది, ప్రధానంగా పర్యాటకులు, ప్రాణాలు కోల్పోయారు, ఇందులో ఇద్దరు విదేశీయులు, ఒక నేవీ అధికారి కూడా ఉన్నారు. ఈ దాడి పర్యాటకుల్లో భయాందోళనలను రేకెత్తించింది, దాదాపు 2 లక్షల మంది పర్యాటకులు ఉన్న కాశ్మీర్ నుండి చాలామంది తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పర్యాటకుల రద్దీ విపరీతంగా పెరిగింది, దీంతో ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి విమానయాన సంస్థలు బుధవారం (ఏప్రిల్ 23, 2025) శ్రీనగర్ నుండి ఢిల్లీ, ముంబైలకు నాలుగు అదనపు విమానాలను నడపనున్నాయి. ఎయిర్ ఇండియా శ్రీనగర్ నుండి ఢిల్లీకి ఉదయం 11:30 గంటలకు, ముంబైకి మధ్యాహ్నం 12:00 గంటలకు విమానాలను ఏర్పాటు చేసింది, అలాగే ఏప్రిల్ 30 వరకు రీషెడ్యూలింగ్, రద్దు రుసుములను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇండిగో కూడా రెండు అదనపు విమానాలను నడుపుతూ, రద్దు మరియు రీషెడ్యూలింగ్ రుసుములపై ఉపశమనం కల్పిస్తోంది. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి (ఎన్ హెచ్-44) ఇటీవలి వరదలు, కొండచరియల కారణంగా మూసివేయబడింది, దీంతో పర్యాటకులకు రైలు లేదా విమాన మార్గాలు మాత్రమే ఏకైక ఎంపికలుగా మిగిలాయి. శ్రీనగర్ నుండి సంగల్దాన్ వరకు రైలు సేవలు అందుబాటులో ఉన్నాయి, అయితే విమాన ఛార్జీలు రూ.50,000 వరకు పెరిగాయి, ఇది పర్యాటకులకు అదనపు భారంగా మారింది. స్థానిక పర్యాటక సంఘాలు, హోటల్ యజమానులు పర్యాటకులకు సహాయం అందిస్తున్నారు, అలాగే శ్రీనగర్, అనంతనాగ్ జిల్లా అధికారులు అత్యవసర నియంత్రణ కేంద్రాలు, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఘటన కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా పర్యాటక రంగానికి దీర్ఘకాలిక ప్రభావం చూపవచ్చని పర్యాటక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఎందుకంటే ఈ ప్రాంతం ఇటీవలి సంవత్సరాల్లో పర్యాటక రంగంలో గణనీయమైన పురోగతిని సాధించింది

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్క పూట (అర్ధ రోజు) విధులు...




తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం ప్రకారం, తీవ్రమైన ఎండల కారణంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్క పూట (అర్ధ రోజు) విధులు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ నిర్ణయం కార్మికుల ఆరోగ్యాన్ని, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకోబడింది, ఎందుకంటే వేసవి తాపం వల్ల రోజంతా పని చేయడం వారికి శారీరకంగా ఇబ్బందికరంగా ఉంటుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ద్వారా, గ్రామ పంచాయతీ కార్మికులు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే పని చేసేలా షెడ్యూల్‌ను సవరించాలని ఆదేశించారు. ఈ నిర్ణయం కార్మికులకు వేడి తాకిడి నుండి ఉపశమనం కలిగించడంతో పాటు, వారి ఉత్పాదకతను కూడా కాపాడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## నూతన పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన..

పాల్గొన్న పిఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ , కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి .



శేరిలింగంపల్లి : కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలిలో ప్రభుత్వ ప్రైమరీ హై స్కూల్ ఆవరణలో సీయస్ఆర్ నిధులు ద్వారా, 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నూతన పాఠశాల భవన నిర్మాణం కొరకు బుధ వారం రోజు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ ,జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నీరుడి గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి పటేల్, నరసింహ సాగర్, బసవరాజు, లక్ష్మి బాయి, బుడుగు తిరుపతి రెడ్డి, తిరుపతి యాదవ్, స్వామి సాగర్, వెంకటి, షణ్ముఖ్, అధికారులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా వాదన నిజం..

### బతుకమ్మ కుంటకు న్యాయం

### చారిత్రక తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు

హైదరాబాద్: బతుకమ్మ కుంట విషయంలో హైడ్రా వాదన నిజమైంది. సుదీర్ఘ విచారణలో నిజమే గెలిచింది. మంగళవారం సిటీ సివిల్ కోర్టు చారిత్రక తీర్పునిచ్చింది. బతుకమ్మ కుంట చెరువు కాదు.. ఆ స్థలం నాదే అని కోర్టుకెక్కిన యెడ్ల సుధాకర్ రెడ్డి వాదనలో నిజం లేదని తేల్చి చెప్పింది. యెడ్ల సుధాకర్ రెడ్డి వేసిన రిట్ పిటిషన్‌ను సిటీ సివిల్ కోర్టు డిస్మిస్ చేసింది. రెవెన్యూ రికార్డులు, విలేజ్ మ్యాప్‌లు, సేటిలైజ్ ఇమేజ్‌లు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా బతుకమ్మ కుంటపై హైడ్రా తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం సిటీ సివిల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వర రావు బతుకమ్మ కుంటకు ప్రాణం పోస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలిగాయి. నగరంలో చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన హైడ్రాకు ఈ తీర్పు ఊతమిచ్చినట్టయ్యింది. ఈ తీర్పును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వాగతించారు. హైడ్రా తరఫున వాదనలు వినిపించిన హైడ్రా, హెచ్ ఎండీఏ, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లు కె. అనిల్‌కుమార్, ఎస్. శ్రీనివాస్, బి. అజయ్, ప్రభుత్వ తరఫు న్యాయవాది బి. జనార్ధన్, హైడ్రా లీగల్ అంశాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ మోహన్, హైడ్రా న్యాయ సలహాదారు శ్రీనివాస్‌తో పాటు అతని సహచర లాయర్లను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ అభినందించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో హైడ్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నగరంలో చేపట్టిన 6 చెరువులలో బతుకమ్మ కుంట ఒకటి. హెచ్ ఎండీఏ నిధులు సమకూర్చుతున్న ఈ చెరువుల అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైన విషయం విధితమే.

### ఫిబ్రవరిలో పనులు..

ఫిబ్రవరి 18వ తేదీన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను హైడ్రా ప్రారంభించింది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది. బతుకమ్మ కుంట బతికే ఉందని నిరూపించింది. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ యెడ్ల సుధాకర్‌రెడ్డి చేసిన వాదనలో పస లేదని నాడే రుజువు చేసింది. అంబర్‌పేట మండలం, బాగ్‌అంబర్‌పేట్‌లోని సర్వే నంబరు 563లో 1962 -63 లెక్కల ప్రకారం బతుకమ్మ కుంట విస్తీర్ణం 14.06 ఎకరాలు కాగా.. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాలు. కబ్జాలకు గురై బతుకమ్మ కుంట బక్క చిక్కిపోయి కేవలం 5.15 ఎకరాలుగా మిగిలిపోయింది. దీనిని అభివృద్ధి చేయాలని స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అక్కడ ఉన్న నివాసాల జోలికి వెళ్లకుండా ఉన్న స్థలంలోనే చెరువును అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీంతో స్థానికుల నుంచి హైడ్రాకు పూర్తి మద్దతు లభించింది. మంగళవారం కోర్టు తీర్పుతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. వెంటనే పనులు చేపట్టి వర్షాకాలం నాటికి చెరువు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని హైడ్రాను స్థానికులు కోరారు. వచ్చే బతుకమ్మ సంబరాలు అక్కడే చేసుకునేలా చెరువును అభివృద్ధి చేయాలని.. హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామని ముందుకొచ్చారు.

## పహల్గాం ఉగ్రదాడి.. నేటి ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్‌లో నో చీర్ లీడర్స్

### నేడు ఉప్పల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్

### పహల్గాం ఉగ్రదాడి బాధితులకు బీసీసీఐ సంఘీభావం ప్రకటన

### నల్ల బ్యాడ్జ్‌లు ధరించి బరిలోకి ఇరు జట్ల ఆటగాళ్లు, అంపైర్లు

### మ్యాచ్‌కు ముందు నిమిషం మౌనం




హైదరాబాద్: ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), ముంబై ఇండియన్స్ (ఎంఐ) జట్ల మధ్య కీలక పోరు జరగనుంది. నిన్న పహల్గాం ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంఘీభావం తెలపాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్ణయించింది. ఈ నిర్ణయంలో భాగంగా, నేటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ జట్ల ఆటగాళ్లతో పాటు ఫీల్డ్ అంపైర్లు కూడా నల్ల బ్యాడ్జ్‌లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. అంతేకాకుండా, మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియంలోని ఆటగాళ్లు, సిబ్బంది, ప్రేక్షకులతో సహా అందరూ ఒక నిమిషం పాటు మౌనం పాటించి మృతులకు నివాళులు అర్పించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, నేటి మ్యాచ్‌లో ఛీర్‌లీడర్స్‌ను అనుమతించడం లేదని ఐపీఎల్ వర్గాలు స్పష్టం చేశాయి. 2019 పుల్వామా దాడి అనంతరం జరిగిన 12వ ఐపీఎల్ సీజన్ ప్రారంభోత్సవ వేడుకలను బీసీసీఐ రద్దు చేసింది. ఆ వేడుకలకు కేటాయించిన నిధులను ఉగ్రదాడిలో అమరులైన జవాన్ల కుటుంబాల సంక్షేమానికి విరాళంగా అందించింది. పహల్గాం ఉగ్రదాడిని పలువురు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు తీవ్రంగా ఖండించారు. విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్య వంటి క్రీడాకారులు సోషల్ మీడియా ద్వారా బాధితులకు తమ మద్దతును, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనపై సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం కూడా స్పందించింది. "పహల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒక ప్రకటనలో పేర్కొంది.

## ప్రపంచ పుస్తక దినోత్సవం.. ప్రత్యేక కథనం

సక్సెస్ ఈ మాట అన్నంత ఈజీగా విజయం దరిచేరదు. దాని వెనుక ఎంతో శ్రమ ఉంటుంది. ఎన్నో విధాలుగా కృషి చేస్తే గెలుపు సాధ్యమవుతుంది. ఏ రంగమైనా సరే కొన్ని నియమాలు ఉంటాయి. ప్రణాళిక ప్రకారం, ఓపిక, పట్టుదలతో ముందుకు వెళ్తేనే అనుకున్న లక్ష్యాన్నిచేరొచ్చు. అయితే, ఇప్పటివరకు విజయాలు సాధించినవారెవరినైనా పలకరిస్తే ఇదే చెబుతుంటారు. తమకు సక్సెస్ అంత ఈజీగా రాలేదని వివరిస్తారు. అందులో పుస్తకం కీలక పాత్ర పోషించిందని పేర్కొంటారు. విజయం తరువాత కూడా పుస్తకమే తమను మరింత మెరుగుగా రాణించేందుకు మేలు చేస్తున్నదని చెబుతుంటారు. అంతేకాదు.. తాము విజ్ఞానంతో ఉండేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు, మనశాంతి, ఓపికగగా ఉండేందుకు, తెలియని విషయాలను తెలుసుకునేందుకు ముఖ్య కారణం పుస్తకమే అని స్పష్టం చేస్తుంటారు. ఇలా పుస్తకం కోసం ఎంత చెప్పినా తక్కువే. ఎందుకంటే సమాజంలో పుస్తకం పాత్ర ఎంతో కీలకం. అందుకే అన్నిటి కన్నా పుస్తకానికి ఆదరణ ఎక్కువ. నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం. ఈ ప్రత్యేకమైన దినోత్సవాన్ని ప్రపంచ దేశాలన్నీ ఎంతో ఘనంగా జరుపుకుంటాయి. ఎలా ప్రారంభమైందంటే.. విలియమ్ షేక్స్‌పియర్ పుట్టిన రోజైన ఏప్రిల్ 23న అంటే నేటిరోజున యునెస్కో ప్రపంచ పుస్తక దినోత్సవంగా ప్రకటించింది. 23 ఏప్రిల్, 1564లో ఇంగ్లాండులో జన్మించిన షేక్స్‌పీయర్ ఇంగ్లీషులో 37 నాటకాలు, 154 కవితలు రాశాడు. ఈ క్రమంలో ప్రపంచంలో ఎన్ని ప్రవృత్తులు గల వారున్నారో అన్ని రకాల పాత్రల్ని సృష్టించాడు. వీటిలో విషాదాంత నాటకాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నాటకాలతో షేక్ పీయర్ కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఏప్రిల్ 23, 1616లో ఆయన కన్నుమూశారు. మరికొంతమంది రచయితలను కొనియాడుతూ ఏప్రిల్ 23ను పుస్తక దినోత్సవంగా ప్రకటించారు. అదేవిధంగా సెవాంతెస్, వేగా, ఇన్కా గర్సిలాసో అనే ప్రఖ్యాత రచయితలు ఇదే సంవత్సరంలో ఇదే రోజున మరణించారు. వ్లాదిమర్, జోసెఫ్ ప్లా, మారిస్ ద్రువాం



తదితర చాలామంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రచయితలు ఇదే రోజు మరణించడం, జన్మించడం కూడా ఈ పుస్తక దినోత్సవం చేసుకోవడానికి ఒక కారణం అని చెబుతుంటారు. ఏప్రిల్ 23వ తేదీని ప్రపంచ పుస్తక దినోత్సవంగా పాటించాలని 1955లో యునెస్కో అధికారికంగా ప్రకటించింది. అంతేకాకుండా ప్రపంచ పుస్తక, కాపీ హక్కుల దినంగా జరపాలని, రచయితలు, ప్రచురణకర్తలు, పాఠకులు, ఉపాధ్యాయులు తదితర ప్రముఖులను ఈరోజున గౌరవించాలని సూచించింది. అలాగే ఏటా ప్రపంచంలోని ఒక ప్రముఖ నగరాన్ని 'ప్రపంచ పుస్తక రాజధాని'గా ప్రకటించాలని పేర్కొంది. అప్పటి నుంచి వరల్డ్ బుక్ డేను నిర్వహిస్తున్నారు.

### సంఖ్య తగ్గిపోతుంది..

అయితే, నాటి రోజుల్లో పుస్తకాల చదివేవారి సంఖ్య భారీగా ఉండేది. కానీ, రానురాను ఈ సంఖ్య తగ్గిపోతుంది. డిజిటల్ రీడింగ్ వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ప్రతిదీ కూడా ఫోన్లల్లో లేదా కంప్యూటర్లలోనే చదువుకునేందుకే ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నాటి రోజుల్లోనైతే ఎవరి చేతుల్లో చూసినా పుస్తకాలు కనిపించేవి. ఆఫీసులు, నివాసాల్లో పుస్తకాలు కనిపించేవి. కానీ, ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఫోన్ వాడుతున్నారు. ఈ క్రమంలో వారు పుస్తకాలను కూడా వారి ఫోన్లలోనే చదివేస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో బిజీ లైఫ్ కూడా ఒక కారణం అని చెబుతున్నారు. నిత్యం బిజీ బిజీగా ఉండడం వల్ల కూడా జనాలు పుస్తకాలను చదవలేకపోతున్నారని అంటున్నారు.

### పుస్తక పఠనం బెన్ఫిట్స్..

పుస్తకాలను చదివితే ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. 'కేవలం తెలియని అంశాలను తెలుసుకోవడం, విజ్ఞానం పొందడమే కాదు మరెన్నో బెన్ఫిట్స్ ఉంటాయి. అందులో ముఖ్యంగా ఏకాగ్రతను పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించి, డిప్రెషన్‌ను దూరం చేస్తుంది. భాషపై పట్టు పెరుగుతుంది. ప్రాపంచిక విషయాలు తెలుస్తాయి. ఎన్నో తెలియని విషయాలు తెలుస్తాయి. స్ఫూర్తి, ప్రేరణ లభిస్తది. సహానుభూతి నేర్చుకుంటారు. నిద్ర విషయంలో కూడా బెన్ఫిట్స్ కలుగుతాయి. వృద్ధాప్యం త్వరగా దరి చేరకుండా చేస్తుంది ఇలా ఎన్నో రకాలుగా మనకు బుక్ రీడింగ్ వల్ల ఉపయోగాలు కలుగుతాయి. అందుకే బుక్ రీడింగ్ చాలా అవసరం' అని నిపుణులు చెబుతున్నారు.

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్..

కూకట్పల్లి: గడిచిన 10 సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి దోపిడీ పాలనను కొనసాగించింది, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రజలను మోసగించి ఓట్లు దండుకొని రెండుసార్లు అధికారం చేపట్టింది వాస్తవం కదా అని నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువ శక్తిని నిర్వీర్యం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరిట అప్పులు చేసి కాంట్రాక్టుల పేరిట కమిషన్లు కొట్టేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గాని , నాయకులకి గాని కాంగ్రెస్, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు గాని అధికారులకు గాని ఎమ్మెల్యేలకు గాని అందుబాటులో ఉండేవారు కాదని, కనీసం ఫోన్లో కూడా కేసీఆర్ తో మాట్లాడే అవకాశం ఎమ్మెల్యేలకు ఉండేది కాదని తూము వేణు గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన చేస్తున్న తరుణంలో మూడుసార్లు మాధవరావు కృష్ణారావు ఎమ్మెల్యే హోదా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి నిధులు అడిగిన సందర్భాలు ప్రజలందరికీ తెలుసు అని తెలియజేశారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి కి సమాధానం చెప్పే ధైర్యం లేకనే కేసీఆర్ అసెంబ్లీ కి హాజరుకాకుండా




ఇంట్లో పండుకుంటున్నాడు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కనుసన్నలలో జరిగిన చెరువుల కబ్జాలు, అక్రమ కట్టడాల వలన వాతావరణ సమతుల్యత లోపించి తెలంగాణ రాష్ట్రంలో జలవనరులు తరిగిపోయాయి అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని మైసమ్మ చెరువు మాయమైపోయిందని , కాముని చెరువు కనిపించకుండా పోయిందని, సున్నంచెరువు చిక్కిపోయి , రంగధాముని చెరువు రాబందుల పాలయ్యిందని తూము వేణు అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి చిత్తశుద్ధి ఉంటే మన ఊరు మన చెరువుఅనే అంశం ప్రధానంగా బహిరంగ చర్చకు రావాలి అని వేణు సవాలు చేశారు. ఎన్నికలలో పూర్తిస్థాయిలో అభ్యర్థులను నిలబెట్టే సామర్థ్యం కోల్పో పోయిన బి ఆర్ ఎస్ పార్టీ తిరిగి అధికరం లోకి వస్తుంది అనే పగటికలలు కనటం మానుకోవాలని హితవు పలికారు. అబ్దుల్ కలాం కలలు కనమన్నారు, ఆ కలలు సాకారం చేసుకోమన్నారు గాని, పగటి కలలు కనమని చెప్పలేదు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి తూము వేణు గుర్తుచేశారు.

## ఉచిత మంచి నీటి కేంద్రం ను ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్..




శేరిలింగంపల్లి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయబడిన ఉచిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ జెనిత్ గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు,అపర్ణ జెనిత్ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు మంచి నీరు అందించేందుకు కృషి చేస్తూ ముందుకు వచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు.. ప్రజలు,వ్యాపారస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఎండాకాలం పూర్తి అయ్యేంతవరకు చలివేంద్రాన్ని కొనసాగించాలని నిర్వాహకులను,సిబ్బందికి సూచించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని దాతలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,చలివేంద్రాలను ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి,జావేద్,భరత్,రవి,నరేందర్ రెడ్డి, కిషోర్,శ్రవణ్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## హుడా కాలనీలో సి సి రోడ్ పనులకు శంఖు స్థాపన..



శేరిలింగంపల్లి: హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ నందు నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ,డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీ కాలనీవాసులు పాల్గొ న్నారు.

## టెన్త్ ఫలితాలలో సత్తా సాటిన ఎస్ వి ఎస్ విద్యార్థులు

### స్కూల్ ఫస్ట్ కొనపల సాయి సిద్దు 594

### శ్రీకాకుళం జిల్లాలో మొదటి స్థానం ఎస్.వి.ఎస్ స్కూల్



ఆమదాలవలస నియోజకవర్గం : ఏపీలో ఈ రోజు ఉదయం టెన్త్ క్లాస్ ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలను విడుదల చేశారు. అయితే ఈసారి పదో తరగతి ఫలితాల్లో ఆమదాలవలస పట్టణంలో ఎస్.వి.ఎస్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. బుధ వారం విడుదలైన ఫలితాలలో ఆమదాలవలస మండలంలో స్కూల్ ఫస్ట్ కొనపల సాయి సిద్దు 594 సాధించి శ్రీకాకుళం జిల్లా టాపర్ గా నిలిచారు.బాగు. భవాని ప్రసాద్ 587,జామి కౌశిక్ 586, పి. సాయి సూరజ్ 582, ఎస్.వరుణ్ 580 సాధించారు. ఆమదాలవలస పట్టణంలోని ప్రముఖ పాఠశాలైన ఎస్.వి.ఎస్ పాటశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. నేడు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 46 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 44 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులయ్యారు. ఆమదాలవలస మండలంలోనే కాకుండా శ్రీకాకుళం జిల్లాలోనే 594 మార్కులు కే. సాయి సిద్దు సాధించారు. అలాగే మొదటి స్థానంలో ఎస్.వీ.ఎస్ పాఠశాల నిలిచింది. దీంతో విద్యార్థులను పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ అయిన పేడాడ వెంకట ప్రతాప్ కుమార్ విద్యార్థులను దుస్సాల్వతో సత్కరించి అభినందించారు. అంతేకాకుండా పాఠశాల డైరెక్టర్ పేడాడ వెంకట ప్రతాప్ కుమార్ తో స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే కూన. రవికుమార్ ప్రత్యేకంగా చరవాణిలో మాట్లాడి అభినందించారు.



## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన మరియు ఫెయిల్ అయిన విద్యార్థులందరికీ నా శుభాకాంక్షలు "కే.ఎమ్.ఆర్ "



ఆమదాలవలస నియోజకవర్గం : పరీక్షా ఫలితాలలో రిజల్ట్ ఏదైనా ఆత్మస్థైర్యం కోల్పోవద్దు అని శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి,కోరుకొండ మల్లేశ్వరరావు కే ఎమ్ ఆర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో 10వ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థి నేడు ఐ.ఏ.ఎస్.పాస్ అయినారు . పాస్,ఫెయిల్ అనేవి ఆరోజుతో ఆగిపోయే ప్రక్రియ కాదు.నిత్యం దొరికే అవకాశాలు అంతే, తోసుకొని ముందుకు పోతూ వుండడమే. కాబట్టి ఎవరు కూడా నిరుత్సాహ పడకుండా కసిగా ముందుకు అడుగేయాలని, అందరికీ మంచే జరుగుతుందని ఆశీర్వదిస్తూ. పిల్లలపై తల్లిదండ్రులు, బంధు, మిత్రులు, సన్నిహితులు ఎగతాళి చేయవద్దు అని మరిన్ని అవకాశాలు వున్నాయని ప్రోత్సహించండి. అలాగే రిజల్ట్ నేపథ్యంలో ఆత్మహత్యలు లేకుండా చూడలని తల్లిదండ్రులకు కోరారు. పరీక్ష ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధు, మిత్రులు సమన్వయం పాటించాలని పరీక్షలు అంటే ఫలితాలు మాత్రమే కాదని పిల్లల సామర్థ్యానికి పరీక్ష మాత్రమే... పాస్ అయిన ఫెయిల్ అయిన ఎవరు నిరుత్సాహ పడవలిచిన అవసరం లేదు. పదవ తరగతి పరీక్ష ఫలితాల నేపథ్యంలో... ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల రిజల్ట్ పైన పిల్లల్ని నొప్పించకుండా వ్యవహరించాలని నా మనవి, ఫెయిల్ అయిన వారిని దుర్భషాలాడటం, ఎగతాళి చేయడం, పక్కవాడిని చూసి నేర్చుకో అనే సూటిపోటి మాటలు వద్దని సూచించారు. ఫెయిల్ అయిన వారికి మళ్ళీ అవకాశం వుందని ప్రోత్సహించడం, వారిని ప్రేమగా దగ్గర తీసుకునీ, పక్క ప్రణాళికతో వాలికి ఎల్లపుడు సపోర్ట్ చేస్తూ, భవిష్యత్తులో విజయం దిశగా అడుగులు వేయడానికి వాళ్లకి తోడుగా ధైర్యంగా నిల్చోవాలని కోరుకుంటున్నాను.పిల్లలు అందరు కూడా భవిష్యత్తులో మీకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని దేశ అభివృద్ధికి, ప్రజాసేవకు పాటుపడాలని ఆకాంక్షిస్తున్నాను.

## జమ్ము కాశ్మీర్ టెర్రరిస్టుల అకృత్యాల పట్ల నిరసన



శేరిలింగంపల్లి: మియాపూర్, హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్ ల ఆధ్వర్యంలో మియాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిన్న జమ్మూ కాశ్మీర్లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి గురించి బిజెపి నాయకులు చేతికి నల్ల రిబ్బన్స్ కట్టుకొని జాతీయ జెండా పట్టుకొని పాకిస్తాన్ టెర్రరిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి కాల్పుల్లో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## పహల్గావ్ ప్రాంతంలో హిందూ టూరిస్టులను కాల్ చేసి చంపటం దారుణం..

### కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్




కూకట్పల్లి: పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టెర్రరిస్టులు అనంత నాగ్ జిల్లా పహల్గావ్ ప్రాంతంలో హిందూ టూరిస్టులను కాల్ చేసి చంపటం దారుణమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ముష్కారముకలను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.యాత్రికులను పేరు ఐడి కార్డు చూసి కాల్చి చంపడం చూస్తేనే పాకిస్తాన్ ఉగ్రవాదులకు జమ్ము కాశ్మీర్ కన్నా హిందువుల పై వారికున్న కసి, కోపం తెలుస్తుందన్నారు. టెర్రరిస్టుల కాల్పుల్లో గాయపడిన టూరిస్టులు తక్షణమే కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మత ప్రతిపాదికన హిందూ పర్యాటకులను చంపడం చూస్తే పాకిస్తాన్ మరియు ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై కేంద్ర ప్రభుత్వం మరొకసారి సర్జికల్ స్ట్రైక్ చేసి తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. భారతదేశంలో హిందువులందరూ కూడా ఏకధాటిపైకి రావాలని మరియు పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పడమే కాకుండా పాక ఆక్రమిత కాశ్మీర్ కూడా భారతదేశం ఆక్రమించుకొని పాకిస్థాన్ తగిన బుద్ధి చెప్పాలని, ఇప్పటికైనా దేశంలో ఉన్న కుహనా సెక్యులర్లు ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి వీడి, ఉగ్రవాదుల దుశ్చర్యలపై గళ మెత్తాలని సూచించారు.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల.. దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

### వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను




అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

### ప్రాణసంకటంగా ఆటోమొబైల్...

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది. ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

### కుప్పకూలిన ఆటో షేర్లు...

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యు షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మథర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫార్జింగ్స్ షేర్లు పతనం చెందాయి.

### సుంకాలను తగ్గిస్తాం: భారత్...

కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.

# హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు అదానీ ఏ స్థానంలో ఉన్నారంటే..!



హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్ని నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్‌ఎస్‌ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నిరకర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వీ కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.

# అమెరికాకు.. జీ హుజూర్ డిజిటల్ ట్యాక్స్ రద్దు..ఏప్రిల్ 1 నుంచే అమలు

### గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం

### ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు

### ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

### వేల కోట్లలో నష్టం...

2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లేవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.

### ట్రంప్ భేటీలోనే..

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ

## ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేవైఎం...

### – ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు స్పందించరెందుకు బిజెవైఎం...



కామారెడ్డి : రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ చౌరస్తాలో జమ్మూ అండ్ కాశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదులు పాల్పడిన దుశ్చర్య సంఘటనకు నిరసనగా ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ లు మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గామ్ లో టూరిస్ట్ ల పై ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు యాత్రికుల పై దాడి చేసేటప్పుడు వారిని హిందువులుగా గుర్తించి హిందువులను మాత్రమే దాడి చేసి చంపి, ప్రధానికి హెచ్చరికలు జారీ చేస్తున్నట్టు చెప్పడాన్ని ప్రతి హిందువు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రాంతాల పేరిట, కులాల పేరిట, భాషల పేరిట హిందువులు విడిపోతే, ఉగ్రవాదులు మాత్రం ఏ ప్రాంతం, ఏ భాష, ఏ కులము అని చూడకుండా కేవలం హిందువులు అయితే చాలు వారిని చంపేశారని అన్నారు. ఇకపై అయినా హిందువులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఉగ్ర దాడిని ఉపేక్షించేది లేదని, సాధ్యమైనంత తొందరలోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇంతకు రెట్టింపు ప్రతీకార దాడులు జరుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు, నక్సలైట్ల ను అణిచివేయటానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని, కాంగ్రెస్ మరియు కొన్ని ప్రాంతీయ పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, అయినప్పటికీ త్వరలోనే భారత దేశంలో ఉగ్రవాదులను తుదముట్టిస్తామని అన్నారు. అంత పెద్ద ఉగ్ర దాడి భారతీయులపై జరిగినా కాంగ్రెస్, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, శరత్ పవార్ మరియు దాని మిత్రపక్షాలు ఏ ఒక్కరు కూడా స్పందించరు.. ఎందుకని ప్రశ్నించారు. వారి చనిపోవడం వారి కళ్ళకు కనిపించడం లేదా, వారి స్వార్థ రాజకీయాలకు దేశం నాశనం అయిపోయిన పరవాలేదా అని అన్నారు. దీనికి సరైన సమాధానం భారతీయులు తొందరలోనే చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నరేందర్, సంతోష్ రెడ్డి, సురేష్, ప్రవీణ్, మహేష్, రాజేష్, భూమేష్, రాజగోపాల్, బాలమని, గుణేందర్, లక్ష్మీపతి, రవీందర్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ (స్నాతకోత్సవ) వేడుక




అనంతపురం : పట్టణంలోని ఇటుకలపల్లి సమీపంలో గల అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారము ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల చైర్మన్ అనంత రాముడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే భవిష్యత్తు జాతి నిర్మానానికి పునాది వంటి వారని , భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులుగా ఎదిగి వివిధ రంగాలలో రాణించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని మరియు తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని నిజమైన ప్రాథమిక విధ్యావిధానం లోకి ప్రవేశించేందుకు వీలుగా వారికి అర్హత మరియు ప్రశంశా పత్రాలను అందించి అభినందించారు. అనంతరం విద్యార్థుల యొక్క నృత్య కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి మాకు యెంతగానో తోడ్పాటునందిస్తూ మాకు వెన్నంటి వుండి సహకరిస్తున్న తల్లిదండ్రులందరికి మరియు శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీ.ఏ. ఓ నరసింహారావు,పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు షాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పివికేకే ఐటీ లో ఘనంగా అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత్సవం



అనంతపురం : స్థానిక పీవీకేకే ఐటి అనంతపురం, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం, విద్యార్థుల కార్యాచరణ విభాగంతో కలిసి అంతర్జాతీయ ఇంగ్లీష్ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అబ్రాడ్ ఫోకస్ ఓవర్సీస్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ శ్రీమతి అపర్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ "ఇంగ్లీష్ భాష కేవలం ఒక కమ్యూనికేషన్ టూల్ మాత్రమే కాదు. ఇది మీ కెరీర్‌కు వేదిక, ప్రపంచాన్ని అనుసంధానించే సాధనం. స్వీయాభివృద్ధికి, మంచి ఉద్యోగ అవకాశాలకు, అంతర్జాతీయ వేదికలపై మీ ప్రతిభను చాటేందుకు ఈ భాష కీలక పాత్ర పోషిస్తుంది. ఇంగ్లీష్‌ను అభ్యసించండి, అభివృద్ధి చెందండి" అని ప్రేరణాత్మకంగా సూచించారు.కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంగ్లీష్ విభాగానికి, అధ్యాపకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు."ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో భాషపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, వారిలో నూతన ఆలోచనలకు ప్రేరణనిస్తాయి," అని అన్నారు.కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు ప్రేరణాత్మక సందేశంతో ప్రారంభించగా, హ్యూమానిటీస్ విభాగాధిపతులు డా. కె. కిరణ్ కుమార్ రావు, డా. టీ. నరసప్ప మరియు ఇంగ్లీష్ ఫ్యాకల్టీ సభ్యులు శ్రీ కె. నరేశ్, శ్రీ ఆనంద్ డాంపెల్లా, శ్రీ ముజీబ్, డా. పవని, శ్రీ ఆస్ఫాక్, శ్రీమతి వాహీదా పరివీన్ మన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో ...నార్కోటిక్స్ కనుక్కోవడంలో తర్ఫీదు పొందిన జాగిలంతో**

**గుంతకల్లు రైల్వే స్టేషన్లో రైళ్లలో విస్తృత తనిఖీలు**

**అనుమానితులు, వారి బ్యాగులు, లగేజీలను క్షుణ్ణంగా చెకింగులు**



అనంతపురం క్రైం : ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ గుంతకల్లు రైల్వేస్టేషన్లో ఈరోజు తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన షైనీ జాగిలం ద్వారా గుంతకల్లు జంక్షన్ గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు గుంతకల్లు మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్... మరియు గుంతకల్లు జంక్షన్ గుండా అమరావతి, వాస్కోడిగామ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను షైనీ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు.

## ధాన్యం కాంట చేయలేదని రోడ్డెక్కిన రైతన్నలు.. రాస్తారోకో..



కామారెడ్డి : ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి 10 రోజులు సమయం గడుస్తున్నా కానీ కాంట చేయకపోవడంతో రైతులు రోడ్డెక్కిన సంఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామంలో చోటుచేసుకుంది. రెడ్డిపేట గ్రామంలో రెండు కొనుగు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్లలో దుబ్బ ప్రాంతంలోని కొనుగోలు కేంద్రంలో స్థానిక హమాలీలతో కాంటా పెడుతూ వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపిస్తున్నారు. మరొక కొనుగోలు ధాన్యం సెంటర్ వద్ద ఇప్పటివరకు కా%శీ%టా ప్రారంభించకపోవడం గమనార్హం. ఇన్చార్జి అధికారిని అడగగా బీహార్ నుంచి హమాలీలు వస్తున్నారని కాలయాపన చేస్తున్నారు. అసలే అకాల వర్షాలతో రైతన్న కుదైలవుతుంటే, ఎక్కడ ధాన్యం తడిసిపోతుందన్న భయం రైతుల్లో ఉంటే అధికారులు ఇంతటి నిర్లక్ష్యం చేయడం వల్ల రైతుల్లో భయాందోళన గురయ్యారు. రైతులు నష్టపోతారని ఆందోళన చెంది రోడ్డెక్కి నిరసనతో రాస్తారోకో చేయాల్సిందని రైతులు వివరించారు. సుమారు గంట నుండే రెండు గంటల వ్యవధిలో ట్రాఫిక్ జామ్ అయిందని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న రామారెడ్డి ఎస్సై కొనుగోలు కేంద్రాలకు వద్దకు వచ్చి రైతులతో, అధికారులతో సంప్రదించి బీహార్ హమాలీలు రేపటికి వస్తారని ఎస్సై హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. మరల ఇలాంటివి ఎదురైతే అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు

# హెూంగార్డ్ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం -

**జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్.**

**హెూంగార్డ్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దర్బార్ కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర రావు ఐపీఎస్**




విజయవాడ : పోలీస్ శాఖలో అంతర్భాగంగా విధులు నిర్వర్తించే హెూంగార్డ్స్ యొక్క సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ మందిరంలో హెూంగార్డ్స్ యొక్క సమస్యల పరిష్కారానికి నిర్వహించిన హెూంగార్డ్స్ దర్బార్ లో జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్., అన్నారు.జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న హెూంగార్డ్స్ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన హెూంగార్డ్స్ దర్బార్ కార్యక్రమం లో ఎస్పీహెూమ్ గార్డ్స్ వద్ద నుండి వినతులను స్వీకరించి వాటిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీ వృత్తిని గౌరవించి విధులు నిర్వహించండి. పనితనం ఉంటేనే గౌరవం పెరుగుతుంది. హెూదాతో పని లేదు. మన అందరి యూనిఫాం ఒక్కటే.క్రమ శిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు.హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, హెూంగార్డులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, మీరు చేసేది హెూంగార్డు ఉద్యోగం అయిన మీ వృత్తిని మీరు గౌరవించి విధులు నిర్వర్తించాలని, పోలీసు శాఖలో మంచి మెళుకువలు మరియు పనితనం ఉంటేనే గౌరవం పెరుగుతుందని దానికి హెూదాతో పనిలేదని, మన హెూదాలు వేరైనా మనందరి యూనిఫామ్ ఒకటేనని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రతి ఒక్క హెూంగార్డు విధులలో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకొని ప్రజలకు మంచి సేవలు అందించాలని, విధులలో మంచి ప్రతిభ కనపర్చి పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా పని చేసిన ప్రతి ఒక్కరికీ రివార్డులు ఇస్తామని తెలిపారు. ప్రయాణాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క హెూంగార్డు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సును కలిగి ఉండాలని అప్పుడే ఏదైనా అనుకొని ప్రమాదం జరిగినప్పుడు మీ కుటుంబ సభ్యులకు ఆసరాగా 30 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ అవుతుందని తెలిపారు.అదేవిధంగా తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రయాణాలు సాగించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ కు కేటాయించాలని, ప్రతి శుక్రవారం ఏర్పాటు చేసే పరేడ్ లో అందరూ పాల్గొనాలని, పరేడ్ ను చాలా మంది భారంగా భావిస్తారు కానీ అది ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చుతుందని తెలిపారు.హెూంగార్డ్స్ వృత్తి పరంగా ఆరోగ్యపరంగా వారికున్న సమస్యలు గురించి ఎస్పికి విన్నవించుకోగా, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి తమ పరిధిలో ఉన్నవన్నీ ఖచ్చితంగా పరిష్కరిస్తామని, తమ పరిధికి మించి ఉన్న సమస్యలను ప్రభుత్వం మరియు అడిషనల్ డిజి (హెూంగార్డ్స్) దృష్టికి తీసుకొని వెళతామని భరోసా కల్పించారు.అదేవిధంగా హెూంగార్డులు ఎవరైనా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నట్టు తన దృష్టికి వస్తే ఎంక్వయిరీ చేసి వెంటనే సర్వీస్ నుంచి తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ కమాండెంట్ విజయవాడ రీజియన్ %ు%. ఆనంద్ బాబు , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు ,అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి.సత్యనారాయణ , ఏఆర్ డిఎస్పి వెంకటేశ్వరరావు , హెూమ్ గార్డ్స్ డిఎస్పి విజయవాడ డివిజన్ ఎన్. వెంకటరమణ , హెూంగార్డ్స్ ఆర్ ఐ రవికుమార్ , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్ లోనూ 'ఎంజేపీ'దే హవా

**95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపిన బీసీ విద్యార్థులు**

**29 స్కూళ్లో 100 శాతం ఫలితాలు నమోదు**

**ప్రభుత్వ పరిధిలోని పాఠశాలల్లో ఎంజేపీదే పైచేయి**

**రాష్ట్ర స్థాయి పర్సంటేజీ కంటే అధికం**

**ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లోనూ ఇదే జోరు**

**బీసీ విద్యార్థుల రిజల్ట్ పై మంత్రి సవిత హర్షం**

**ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని వెల్లడి**




అమరావతి : పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతీ సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం విధితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు.

### 29 స్కూళ్లో వంద శాతం ఫలితాలు

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంజేపీ స్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదుకాకపోవడం గమనార్హం.

### రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అధికం

ఇంటర్ ఫలితాలు మాదిరిగానే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే...81.14 శాతంగా నమోదైంది. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లోనూ ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయం విధితమే. ఇంటర్ రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

### ఎంజేపీ బీసీ విద్యార్థులదే పైచేయి...

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 95 శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95 శాతం మేర ఫలితాలు సాధించడం విశేషం.

### ఈ విజయం సీఎం చంద్రబాబుదే... : మంత్రి సవిత

టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్లు ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లో వంద శాతం పలితాలు రావడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా టెన్త్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె విద్యార్థులను అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా మంత్రి సవిత అభినందనలు తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీల బకాయిల చెల్లించామన్నారు. హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరు చేశామన్నారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లతో పాటు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్టళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లోనూ పట్టు సాధించేలా ఉపాధ్యాయులతో నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

**రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు ఆశయం**

**రైతులకు 30 వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



ఓడిచెరువు : ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం లో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే కలిసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ సర్వీసులు పెండింగ్లో లేకుండా త్వరగా రైతులకు మంజూరు చేసేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన 10 మాసాల్లోనే నియోజకవర్గానికి సుమారు 150 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేశామని గుర్తు చేశారు. ఓడి చెరువు అమడుగురు నల్లమాడ మండలాలకు సంబంధించిన రైతులకు సుమారు 30 ట్రాన్స్ఫార్మర్లను ఈరోజు అందించినట్లు తెలిపారు రైతులు వ్యవసాయ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామని తెలిపారు భవిష్యత్తులో మన నియోజకవర్గానికి అదనంగా మరో 200 ట్రాన్స్ఫార్మర్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిభాగంలో పంపినట్లు తెలిపారు అవి కూడా త్వరలో మంజరూ అవుతాయని తెలిపారు రైతులకు కావలసిన వ్యవసాయ సర్వీసులు పరికరాలు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. కనీసం రైతులకు ప్రభుత్వం నుంచి వ్యవసాయ పరికరాలు విద్యుత్ పరికరాలు కూడా అందించలేకపోయారని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అనంతరం రైతులకు 30 ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం వేమారెడ్డి పల్లి, ఏం, కొత్తపల్లి , ఇనగలూరు పంచాయతీలోని లే అవుట్ ఇంటి స్థలాల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడీఏ ఓబులేసు ఏఈ చంద్రనాయక్ ,మండల కన్వీనర్లు జయచంద్ర గోపాల్ రెడ్డి శివశంకర్ మాజీ జెడ్పిటిసిలు పిట్టా ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలె నాయక్ ,జయాన్న ,మహబూబ్ బాషా, ఓబుల్ రెడ్డి, నిజం , అంజినప్ప, జాకీర్ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# మెరుపు వచనకారుడు

ఒక కవిని ఎలా పరిచయం చేయాలి? ఒక కథ మీద ఎలా కామెంట్ చేయాలి? ఒక సినిమాని ఎలా సమీక్షించాలి? సాహిత్యంలోనో, సంగీతంలోనో, వ్యాపారం లోనో ప్రసిద్ధుడయిన ఒకరి గురించి చెప్పడం ఎలా? ఇందులో విశేషం ఏమీ లేదు. ఏళ్ల తరబడి సమీక్షలు, వ్యాఖ్యానాలు, వ్యాసాలూ చూస్తూనే వున్నాం. అవి ఎక్కువగా ఒక మూసలో వుంటాయి. పాత సంప్రదాయాన్ని పట్టుకు వేలాడుతుంటాయి. కొన్ని అకడెమిక్‌గా, కొన్ని పడికట్టు పదాలతో, మరికొన్ని మొక్కుబడిగా వుంటాయి. ఆ ని విజయవంతంగా బ్రేక్ చేసినవాడు తాడి ప్రకాష్. జర్నలిస్టుగా అనుభవం, సాహిత్యాభిలాష, ఆధునికమైన చూపు %-% సంప్రదాయాన్ని బద్దలు చేయగల శక్తిని ప్రకాష్‌కి యిచ్చాయి. తెలుగులో బాగా రాయగలిగేవాళ్లు చాలామంది వున్నారు. సమర్థవంతంగా రాయగలిగేవాళ్లూ అనేకమంది వున్నారు. కానీ తాడి ప్రకాష్‌లా ఒక బ్రేక్ త్రూ సాధించినవాళ్లు అతికొద్దిమంది. ప్రకాష్ వాక్యాలు చాలా తేలిగ్గా రాసినట్టు పైకి కనిపించినా, ఆ నిర్మాణం సౌమ్యంగా, హుందాగా సాగుతూనే, చటుక్కున దూకుడుగా ఒక మాట అనడం వెనక ఒక కచ్చితమైన వ్యూహం వుంటుంది. పాజిటివ్‌గా రాసినా, నెగెటివ్‌గా రాసినా, కొన్నిచోట్ల కొంత 'అతి'గా అనిపించినా, ఆయన నిజాయితీ అక్షరాల్లో మెరుస్తూనే వుంటుంది. "పొగడ పూల పరిమళమే వగరు జ్ఞాపకాల నవ్వు" అంటూ విమల కవిత్వం గురించిన ప్రకాష్ సమీక్ష విలువైనది. శ్రీశ్రీ అంతిమయాత్రపై ప్రకాష్ ఆర్టికల్ ఎప్పటికీ మరిచిపోలేం. ఐస్ బ్లాక్ మీద అచేతనంగా వున్న మహాకవి గురించి రాస్తూ, "హిమాలయాన్ని తలకింద దిండుగా పెట్టుకుని నిద్రపోతున్న అగ్నిపర్వతంలా వున్నాడు శ్రీశ్రీ" అన్నాడు ప్రకాష్. మహాకవి అంతిమ వీడ్కోలు ఆర్టికల్‌కి ప్రకాష్ పెట్టిన హెడ్డింగ్: 'శ్రీశ్రీకి అశ్రుదీపాల అల్విదా'. 'మాండలికంలో మొగలాయి' నామిని అన్నా, 'సట్లెజ్ కెరటాలు పిలిచాయా బంగోరే!' అన్నా, 'ఒక బెల్జియం అద్దం' రాంభట్ల కృష్ణమూర్తి అన్నా అది ప్రకాష్ మార్క్ రచన. కమ్యూనిస్టు భావజాలం వున్నవాడే అయినా, "కమ్యూనిస్టు పార్టీలకు భవనాలు మాత్రమే మిగిలి, జనాలు దూరం అవుతున్న కాలం ఇది" అని రాస్తాడు. నండూరి రామ్మోహన్ రావు, ఎ.బి.కె. ప్రసాద్, కె.ఎన్.వై పతంజలి లాంటి గొప్పవాళ్లతో కలిసి పనిచేసిన అనుభవాలు రాసినా, తనని తాను ప్రొజెక్ట్ చేసుకోడు. గోరటి వెంకన్న గురించి రాస్తూ, "హృదయాన్ని పాటతో నింపేవాడి గ్లాసు మాత్రం నింపగల నిమిత్తమాత్రుణ్ణి నేను" అంటాడు. ప్రొఫెసర్ సాయిబాబా గురించి రాస్తూ, "చదువూసంధ్యా లేని చవట సన్నాసులు రాజ్యమేలుతున్నపుడు, జ్ఞానకాంతులీనే ఒక యూనివర్సిటీ ప్రొఫెసర్ జైల్లో వుండటమే న్యాయం కదా" అంటాడు. జర్నలిజం, కవిత్వం, సాహిత్యం, సంగీతం, సినిమా, రాజకీయాలు, చరిత్ర.. దేని గురించి అయినా హృదయాన్ని హత్తుకునేలా చివరి వాక్యం దాకా చదివించేలా రాయగలగడం సామాన్య విషయం కాదు. సున్నితమైన, కవితాత్మకమైన ప్రకాష్ వచనం చదువుకోవడం ఒక మంచి అనుభవం. అందులోని వ్యంగ్యమూ, ఎకసెక్కమూ గిలిగింతలు పెడతాయి. 'ఉదాత్తమైన అక్రమ ప్రేమ' అనే శీర్షికతో జాతీయ, అంతర్జాతీయ సినిమాల గురించి ఒక సిరీస్ రాశాడు. భూమిక, పరోమా, ఆస్తా, సమ్మర్ ఆఫ్ 42, శోభ%-% బాలూ మహేంద్ర ఎఫైర్ గురించిన వ్యాసాలు చదివి తీరవలసినవి. పెళ్లయిన స్త్రీ మరొకతనితో ప్రేమలో పడడం అనేది వీటి థీమ్. ఇందులో భాగంగానే నటి ఇంగ్రిడ్ బెర్గ్‌మన్ భర్త, గ్రేట్ ఇటాలియన్ డైరెక్టర్ రోబర్టో రోసాలిని, బెంగాలీ బ్యూటీ సోనాలి ప్రేమకథ తెలుగులో మొదటిసారి రాసింది ప్రకాష్ మాత్రమే. అలాగే, చేగువేరాని పాతిపెట్టిన ప్రాంతాన్ని 30ఏళ్ల తర్వాత డిస్కవర్ చేసిన ప్రఖ్యాత అమెరికన్ జర్నలిస్టు జాన్ లీ ఆండర్సన్ గురించి మొదటిసారి మనకి తెలియజేసిన వాడూ ఈ ఉత్తమ జర్నలిస్టే. తెలుగు సాహిత్యంలో కె.ఎన్.వై పతంజలి ప్రాధాన్యం గురించీ, తెలుగు కళకి ఆర్టిస్ట్ మోహన్ కాంట్రిబ్యూషన్ గురించీ, తెలుగు సాహిత్య విమర్శని పదునుపెట్టిన రాచమల్లు రామచంద్రారెడ్డి కృషి గురించీ ప్రకాష్ వ్యాసాలు మళ్లీమళ్లీ చదువుకునేలా వుంటాయి. సొలోమోన్ విజయ్ కుమార్ 'మునికాంత పల్లె కథలు' చదివి, "ఏం రాశావ్ రా నా కొడకా" అని ప్రకాష్ దురుసుగా అనడం సంప్రదాయ పద్ధతిని బద్దలుకొట్టడానికే. 'నల్ల వంతెన' కథలు రాసిన నాగేంద్ర కాశీని, 'మైరావణ' రాసిన యువ రచయిత ప్రసాద్ సూరినీ భుజంతట్టి ప్రోత్సహించడం ప్రకాష్ ఎంతో బాధ్యతతో చేసిన పని. 'సాహిత్యంలో స్త్రీ సాహసం' అంటూ ఇప్పటి రచయిత్రుల గురించిన వ్యాసం %-% ప్రకాష్ ఇప్పటికీ విస్తృతంగా చదువుతున్నాడనడానికి ఒక నిదర్శనం. 'అనుభూతి గీతమై విరబూసిన వెన్నెల' అంటూ ఖదీర్ బాబు జ్ఞాపకాలకు ప్రకాష్ రాసిన ముందు మాట దాదాపు కవిత్వమే. చేరా, మద్దుకూరి చంద్రం, వేగుంట మోహన్ ప్రసాద్ గురించి రాసినా, అరుణ్ సాగర్, కలేకూరి ప్రసాద్, పైడి తెరేష్ బాబు గురించి రాసినా ఆప్యాయత నిండిన ఆ అక్షరాల్లో ఒక ప్రత్యేక ఆకర్షణ వుంటుంది. విశ్వనాథ, పెద్దిభొట్ల, బంగోరె, కేశవరెడ్డి, గుడిహాళం రఘునాథం లాంటి మహానుభావుల గురించి ప్రకాష్ గాఢమైన అనుభూతితో, ఒక ఉద్వేగంతో రాసే మాటలు కంటతడి పెట్టిస్తాయి. జర్నలిస్టుగా ప్రకాష్ 40 ఏళ్ల అనుభవాలూ, జ్ఞాపకాలతో మూడేళ్ల క్రితం వచ్చిన 'ఏలూరురోడ్ ఆత్మగీతం' పుస్తకం జనాదరణ పొందింది. ప్రకాష్ వ్యాసాలతో రెండో పుస్తకం 'ఖైరతాబాద్ చౌరస్తా' త్వరలోనే రాబోతోంది.

# నిజంగా హర్షణీయం!



కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని సమూలంగా మార్చేసింది. దాని పర్యవసానాల్లో ఒకటి, బయటికి వెళ్లే పనిలేకుండా చేయగలిగే పనుల గురించి ఆలోచించడం. అలాంటి ఒక కారణంతో మొదలైన 'హర్షణీయం' తెలుగు పాడ్‌కాస్ట్, సమస్త సాహిత్య ప్రపంచాన్ని తెలుగు గడపలోకి తెచ్చిపెట్టింది. అంతేనా? అనువాద ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే ఏ భాషవారికైనా ఒక ఆన్ లైన్ నిధిగా రూపొందింది. 2020 మార్చ్‌లో ముందు తెలుగులో ప్రారంభమై, తర్వాత తెలుగు%-% ఆంగ్లంగా మారి, అటుపై ఆంగ్లంలోకి కూడా వ్యాపించిన ఈ పాడ్‌కాస్ట్ 'నూరు మంది అనువాదకుల' సిరీస్‌ను ఇటీవలే ముగించుకుంది. ఇందులో మలయాళం, తమిళం, కన్నడం, గుజరాతీ లాంటి భారతీయ భాషల్లోంచి ఆంగ్లంలోకి అనువదిస్తున్నవారితో పాటు%-% థాయి, ఉజ్బెక్, వియత్నమీస్, హంగేరియన్, తుర్కిష్, నార్వేజియన్, మంగోలియన్, కిస్వాహిలీ లాంటి భాషల ఆంగ్లానువాదకుల ఇంటర్వ్యూలు ఉన్నాయి. దోస్తోవ్‌స్కీ ఉపరితల అంశాల మీద సమయం వృథా చేయరని చెబుతారు, గతేడాదే 'బ్రదర్స్ కరమజోవ్'కు మరో ఆంగ్లానువాదం వెలువరించిన మైకేల్ ఆర్. కట్జ్. మనిషిని మలిచే కీలక క్షణాలు, విశ్వాసం, నైతికత, హింస, తీవ్రోద్వేగాల మీద దోస్తోవ్‌స్కీ దృష్టి ఉంటుందని అంటారు. పంతొమ్మిదో శతాబ్దపు రష్యన్ సాహిత్యాన్ని బోధించే మైకేల్ సుమారు 20 రష్యా నవలల్ని అనువదించారు. దోస్తోవ్‌స్కీ 'నోట్స్ ఫ్రమ్ అండర్‌గ్రౌండ్'లోని తొలి 30 పేజీలు అనువాదానికి అసలు లొంగనివని ఆయన అభిప్రాయం. ఒక పుస్తకం పుట్టించే తక్షణ స్పందనే దాన్ని అనువాదానికి పూనుకునేలా చేస్తుందని చెబుతారు అరుణవ సిన్హా. పదహారేళ్ల కాలంలో సుమారు 80 పుస్తకాల్ని బంగ్లా నుంచి ఆయన ఆంగ్లంలోకి అనువదించారు. సగటున ఏడాదికి ఐదు పుస్తకాలు! ఒక దానిలో దిగితే అందులో మునిగిపోవడమే ఇంత వేగంగా అనువదించడానికి కారణమంటారు. ఫుట్‌నోట్ ఇవ్వాల్సి రావడాన్ని ఒక వైఫల్యంగా చూస్తారు హిందీ, ఉర్దూ నుంచి అనువాదాలు చేసే అమెరికన్ డైసీ రాక్‌వెల్. భాషల మీద ప్రేమతో ఆమె దాదాపు పదిహేను భాషలు నేర్చుకున్నారు. ఇంకా, కరీమ్ అబ్దుల్ రహమాన్ (కుర్దిష్), జెస్సికా కోహెన్ (హీబ్రూ), లోలా రోజర్స్ (ఫిన్నిష్) లాంటివాళ్లు ఈ పాడ్‌కాస్ట్‌లో తమ ఆలోచనలను పంచుకున్నారు. అనువాద క్రాఫ్ట్‌తో పాటు మొత్తంగా అనువాద ఎకో సిస్టమ్ గురించి ఇంత విస్తారంగా ఒకేచోట మాట్లాడిన పాడ్‌కాస్ట్ ప్రపంచంలో ఇంకోటి లేదని ఐస్‌లాండిక్ అనువాదకురాలు విక్టోరియా క్రిబ్ కితాబునివ్వడం హర్షణీయం అందుకున్న ప్రశంసల్లో ఒకానొకటి. మూడు దశాబ్దాలుగా స్నేహితులైన ఇంజినీరింగ్ క్లాస్‌మేట్లు హర్ష, అనిల్, గిరి ఉద్యోగాలు చేస్తూనే, పాఠకులుగా తమ అభిరుచితో 'హర్షణీయం' మొదలుపెట్టారు. ఇందులో హర్ష కథకుడు, అనిల్ అనువాదకుడు, గిరి సాంకేతిక నిపుణుడు. వక్తలను ఎంచుకోవడం, ప్రశ్నలు కూర్చుకోవడం ముగ్గురూ కలిసి చేస్తారు. ఎడిటింగ్ బాధ్యత కుదిరినవాళ్లు తీసుకుంటారు. ఇంటర్వ్యూలు మాత్రం అనిల్ చేస్తారు. సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేయడంలో ప్రొఫెసర్ మృణాళిని 'అక్షర యాత్ర' తమకు స్ఫూర్తి అంటారు. ముందు తెలుగు రచయితల సంభాషణలతో మొదలుపెట్టి, తర్వాత ఇరవై నాలుగు రాష్ట్రాల్లోని పర్యావరణవేత్తల అభిప్రాయాలకు వేదికై, బిభూతీభూషణ్ బంధోపాధ్యాయ 'వనవాసి' నవలను యాభై వారాలు ఆడియోగా ఇచ్చి, తర్వాత అనువాదకుల వైపు మళ్లారు. లోప్రొఫైల్‌లో ఉండే అనువాదకుల మెయిల్స్, కాంటాక్ట్ నంబర్స్ సంపాదించడం, వాళ్లకు తమ వివరాలు చెబుతూ సందేశాలు పంపడం, ఒక్కోసారి ఎనిమిది నెలల తర్వాత కుదురుతుందని చెబితే వేచివుండి(ఉదా: మైకేల్ కట్జ్) మళ్లీ సంప్రదించడం, ప్రశ్నలు ముందే పంపడం, విదేశీయుల సమయాన్ని బట్టి రాత్రుళ్లు మాట్లాడటం, వివాదాల జోలికి పోకుండా పుస్తకాల మీదే ఫోకస్ పెట్టడం వీళ్ల పనితీరు. ఎక్కువ అనువాదాలు జరిగే ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ అనువాదకులు కూడా సహజంగానే ఈ పాడ్‌కాస్ట్‌లో చోటుచేసుకున్నారు. 'ది హర్షణీయం పాడ్‌కాస్ట్ అండ్ ఇట్స్ ఇటాలియన్ లిటరేచర్ ఇన్ ట్రాన్స్‌లేషన్' పేరుతో 'ద గ్లోబల్ లిటరేచర్ ఇన్ లైబ్రరీస్ ఇనీషియేటివ్' 2024 నవంబర్‌లో వీళ్ల పాడ్‌కాస్ట్‌ను ప్రస్తావించడం విశేషం. కొన్నింటికి కాలం కూడా కలిసిరావాలి. ఇంకో కాలంలో అయితే ఇలాంటిది జరిగే అవకాశం లేదు. కొన్ని మెయిల్స్‌తో, ఒక్క ఫోన్‌కాల్‌తో ప్రపంచంలో ఎక్కడో ఉన్నవారితో సంభాషించడం ఎలా సాధ్యం? కాని కలిసొచ్చే కాలంలో కూడా ఎంతమంది ఇలాంటి పనికి పూనుకున్నారు? అందుకే వీళ్ల పని హర్షణీయం. తెలుగు భాషలోని 56 అక్షరాలన్ని దేశాల వారితోనైనా మాట్లాడాలని సరదాగా వీళ్లు పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. అనువాదకుల సిరీస్‌లో భాగంగా, గతేడాది ప్రతిష్ఠాత్మక బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌లోని పదముగ్గురు అనువాదకులతోనూ సంభాషించారు. ఈ ఏడాది లాంగ్‌లిస్ట్‌లోని రిఫరెన్సుల్ని సాక్షాత్తూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' అడ్మినిస్ట్రేటర్ ఫియమెత్తా రోకో ఇచ్చి ఇంటర్వ్యూలకు సహకరించడం వీళ్ల విశ్వసనీయతకు చిహ్నం. ఈ సంభాషణలు ఈ ఏప్రిల్‌లోనే ప్రసారం అవుతాయి. అక్కడివాళ్లను ఇక్కడికి తెస్తున్నారు సరే, తెలుగువాళ్లు అటుపోయే మార్గమేమిటి? 'తెలుగులో గొప్ప రచయితలు చాలామంది ఉన్నారు. కానీ ముందు ఆంగ్లంలోకి అనువాదం కావడంబీ ముఖ్యంగా యూకే, యూఎస్‌లో ప్రచురితం కావడం అతిపెద్ద సవాలు. దానికి నాణ్యమైన అనువాదకులతో పాటు నిబద్ధత ఉన్న ప్రచురణకర్తలు అవసరం' అని చెబుతారు అనిల్. తెలుగు సాహిత్యంలో ఆ వాతావరణం క్రమంగా చోటుచేసుకుంటోందనీ, రెండేళ్లలో సానుకూల మార్పు చూడబోతున్నామనీ అంటారు. ఇది ఇంకోరకంగా హర్షణీయం.

# ఎర్రబుక్కు తెల్లమొహం!




ఎర్ర పుస్తకం తెల్లమొహం వేసినట్లయింది. రాజ్యాంగ విధి విధానాలను కూడా ప్రైవేటీకరించబోయిన తెంపరితనానికి చెంపలు వాయించినట్లయింది. ఇష్టారీతిన పోలీసు రాజ్యాన్ని నడుపుతామంటే, పౌరహక్కుల్ని చిదిమేస్తామంటే అంగీకరించేది లేదని ఇప్పటికే పలుమార్లు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానం ప్రభుత్వ యంత్రాంగాన్ని హెచ్చరించింది. ఇప్పుడదే హెచ్చరికను జనతా న్యాయస్థానం కూడా జారీ చేసినట్లయింది. రాష్ట్రంలో 56 మండల పరిషత్తు అధ్యక్ష ఉపాధ్యక్ష స్థానాలకు, కడప జిల్లా పరిషత్తు అధ్యక్ష స్థానానికి మొన్న ఉపఎన్నికలు జరిగాయి. ఓట్లు వేసింది ఎంపీటీసీలు, జడ్‌పీటీసీలే. వీరు క్షేత్రస్థాయి ప్రజా ప్రతినిధులు. జనం గుండె చప్పుళ్లను నిరంతరం వినగలిగేవాళ్లు. ప్రజల నాడీ స్పందనను ముందుగా పసిగట్టగలిగేవాళ్లు. ఉపఎన్నికల్లో అధికార కూటమి పన్నిన వ్యూహం ఫలించ లేదు. విపక్షమైన వైసీపీ ఘనవిజయాన్ని నమోదు చేసింది. కడప జడ్‌పీతో సహా 40 స్థానాలను ఆ పార్టీ అవలీలగా గెలవగలిగింది. కూటమికి 10 స్థానాలు దక్కాయి. మిగిలినచోట్ల ఎన్నిక వాయిదా పడింది. వైసీపీ టిక్కెట్‌పై గెలుపొందిన స్థానిక ప్రతినిధులు ఆ పార్టీ పక్షాన్నే నిలవడంలో వింతేముందని ఇప్పుడు కూటమి చిలుకలు పలుకుతుండవచ్చు. కానీ ఏపీలో ఈ తొమ్మిది నెలల పూర్వరంగం అర్థమైన వారికి వైసీపీ గెలుపులో వింతే కాదు, అద్భుతం కూడా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంలో బలంగా వేళ్లూనుకున్న పార్టీ వైసీపీ. ఆ సంగతి కూటమి నేతలకు స్పష్టంగా తెలుసు. అందుకే కూటమి కట్టుకున్నారు. కుయుక్తులను ఆశ్రయించారు. ఎన్నికల్లో ఈ కూటమి చేసిన దుష్ప్రచారం, వెదజల్లిన విషం, పలికిన అసత్యాలు, చేసిన బూటకపు బాసలు అనే నిచ్చెనమెట్ల మీదుగా చేరుకున్న అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతిపక్ష పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేయాలనే సంకల్పానికి అధికార కూటమి వచ్చినట్టు దాని చర్యలు నిరూపిస్తున్నాయి. ఇటువంటి ప్రయ త్నాలు సత్ఫలితాలనివ్వవని గతంలో అనేక గుణపాఠాలు న్నాయి. అయినా అధికార మత్తులో ఉన్నప్పుడు అవి స్ఫురించక పోవచ్చు. 'తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చు.... ... కానీ మూరు?ని మనసును సమాధానపరచడం మాత్రం సాధ్యంకాద'ని భర్తృహరి చెప్పిన సుభాషితం మనకు ఉండనే ఉన్నది. ప్రభుత్వ వైఖరిని విమర్శించిన వారి మీద, ఎన్నికల హామీలను అమలు చేయలేదేమని అడిగిన వారి మీద వందలాది కేసులు నమోదయ్యాయి. టెర్రరిస్టుల మీద పెట్టాల్సిన కేసులను సోషల్ మీడియా విమర్శకుల మీద ఎందుకు పెడు తున్నారని హైకోర్టు ప్రశ్నిస్తున్నా పోలీసు యంత్రాంగం ఖాతరు చేయడం లేదు. రక్షక భటులే అర్ధరాత్రి పూట సివిల్ డ్రెస్సుల్లో ఇళ్లలోకి చొరబడి విమర్శకులను బరబరా లాక్కొని వెళ్తున్నారని, రాష్ట్రమంతటా తిప్పుతున్నారనీ, కుటుంబ సభ్యులకు సమా చారం కూడా ఇవ్వడం లేదనే ఆరోపణలు తరచుగా వినిపి స్తున్నాయి. పోసాని కృష్ణమురళి పదేళ్ల కింద ప్రెస్‌మీట్‌లో చేసిన విమర్శలపై టెర్రరిస్టు కేసు పెట్టి జైల్లోకి నెట్టారు. నడివీధుల్లో విపక్ష కార్యకర్తలను విచ్చుకత్తులతో నరుకుతున్న దృశ్యాల వీడియోలను చూడవలసి వచ్చింది. ప్రైవేట్ ఆస్తుల మీద దాడులు జరిగాయి. పార్టీ ఆఫీసులను కూల్చేశారు. పంట చేల విధ్వంసం జరిగింది. పండిన తోటలను నరికేశారు. మీడియా మీద అప్రకటిత సెన్సార్‌షిప్ అమలైంది. తమకు గిట్టని వార్తా చానెళ్ల ప్రసారాలను నిలిపివేసేలా కేబుల్ ఆపరేటర్ల మీద ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వచ్చిన స్థానిక ఉపఎన్నికల సందర్భంగా కూటమి నాయకత్వం మరింత రెచ్చిపోయింది. స్థానిక ప్రతి నిధులను లొంగదీసుకోవడానికి సామ దాన భేద దండో పాయాలను ప్రయోగించారు. ప్రలోభాల ఎరలు వేశారు. కేసులు పెడతామని బెదిరించారు. ఉపాధిని దెబ్బతీస్తామని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకొని స్వయంగా ప్రభుత్వమే అధికార జులుమ్‌కు దిగినప్పుడు స్థానిక ప్రతినిధులను లొంగదీసుకోవడం పెద్ద విశేషమేమీ కాదు. పైగా రాజ్యసభల్లో, శాసన మండళ్లలో అధికార హోదాలు వెలగబెట్టిన బడాబడా ఆసాములే సర్కార్ కొరడా ముందు సాగిలపడి పోయిన ఉదంతాలు కళ్లముందటే కనిపిస్తున్నాయి. స్థానిక పదవులను గెలుచుకోవడానికి అధికార పార్టీ బరి తెగించిందనీ, పలుచోట్ల ప్రతినిధులను అడ్డుకున్నారనీ, ప్రలోభపెట్టారనీ 'సాక్షి' మీడియానే కాదు, 'ప్రజాశక్తి' పత్రిక కూడా రాసింది. ఇలా అధికార యంత్రాంగం బరితెగించి ప్రవర్తించినప్పుడు స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ స్వీప్ చేయడం కష్టం కాదనే అభిప్రాయం చాలామందికి ఉంటుంది. కానీ, వైసీపీ స్థానిక ప్రతినిధులు అరుదైన ప్రజాస్వామిక చైతన్యాన్ని ప్రదర్శించారు. పరిశీలకులను ఆశ్చర్యంలో ముంచెత్తారు. నిర్బంధాలను ధిక్క రించి తమను నమ్మి గెలిపించిన పార్టీ పక్షానే దృఢంగా నిలబడ్డారు. తమ పదవులేమీ ప్రభావం చూపగలిగేంత పెద్దవి కాదు. అయినా సరే విశ్వసనీయతకే వారు పట్టం కట్టారు. గోడ దూకిన బడా ఆసాములు ఈ పరిణామం తర్వాత ఎలా తలెత్తుకుంటారో చూడాలి. 'స్టేట్ టెర్రరిజమ్' అనదగ్గ స్థాయిలో నిర్బంధకాండను ప్రయోగించినా ఈ క్షేత్రస్థాయి ప్రతినిధులు దృఢంగా నిలవడానికి రెండు ముఖ్యమైన కారణాలు కనిపి స్తున్నాయి. మొదటిది %-% రెండు నెలల క్రితం పార్టీ కార్య కర్తలనుద్దేశించి ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రసంగం. కార్యకర్తలెవరూ అధైర్యపడవలసిన అవసరం లేదనీ, వారికి తాను అండగా నిలబడతాననీ ప్రకటించారు. జగనన్న 2.0 కార్యకర్తల కోసం ఎలా పనిచేస్తాడో చేసి చూపెడతానని భరోసా ఇచ్చారు. జగన్ ప్రకటన తర్వాత గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకర్తలకు మంచి ప్రేరణ లభించిందనీ, వారు ధైర్యంగా నిలబడుతున్నారనీ వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇక రెండో ప్రధాన కారణం క్షేత్రస్థాయి వాస్తవికత. ఎన్నికలకు ముందు చంద్రబాబు కూటమి చేసిన బూటకపు హామీల బండారం ప్రజ లందరికీ అర్థమైంది. వైసీపీ సర్కార్ మీదా, జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగతంగా కూటమి చేసిన ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనని ప్రజాశ్రేణులు ఇప్పుడు భావిస్తున్నాయి. మోసపోయామన్న భావన వారిని వెంటాడుతున్నది. ప్రభుత్వంపై వ్యతిరేకత క్రమంగా పెరుగుతున్నది. వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి భయపడటం లేదు. బహిరంగంగానే కూటమి సర్కార్‌ను విమర్శిస్తున్నారు. ఈ పరిణామం కూడా వైసీపీ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడేందుకు దోహదపడింది. జనంలో వ్యతిరేకత వ్యక్తమవుతున్నా కూటమి సర్కార్ తన ధోరణిని మార్చుకోకపోగా అదే అసత్య ప్రచారాన్ని మరింత ఎక్కువగా ఆశ్రయిస్తున్నది. తేలిపోయిన ఆరోపణల్నే మళ్లీ మళ్లీ ఎక్కుపెడుతున్నారు. చంద్రబాబు చెబుతున్న అప్పుల లెక్కల్ని గుర్తు చేసుకుంటూ జనం నవ్వుకుంటున్నారు. సోషల్ మీడియాలో జోకులు పేలుతున్నాయి. శనివారం నాడు జరిగిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూడా అలవాటు ప్రకారం అప్పుల కథను మరోసారి వినిపించారు. ఎన్నికల ప్రచారంలో 14 లక్షల కోట్లున్న అప్పు, గవర్నర్ ప్రసంగంలో 10 లక్షల కోట్లుగా మారి, బడ్జెట్ ప్రసంగంలో ఏడు లక్షల కోట్లుగా రూపాంతరం చెంది, ఆవిర్భావ సభలో తొమ్మిదిన్నర లక్షల కోట్లుగా పరిణామం చెందింది. అప్పుల కథతోపాటు అసలు విషయాన్ని కూడా ఆయన కుండబద్దలు కొట్టి చెప్పారు. "బయట నుండి (ప్రభుత్వంలోకి రాకముందు) చూసినప్పుడు 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయవచ్చని అనుకున్నా, ఇప్పుడు చూస్తే తొమ్మిదిన్నర లక్షల కోట్ల అప్పుంది. దీనిపై వడ్డీ కట్టాలి. ఇప్పుడు సంక్షేమాన్ని అమలుచేస్తే మధ్యలోనే ఆగిపోతుంది. కనుక ముందుగా అభివృద్ధి చేసి, వచ్చే ఆదాయంతో సంక్షేమం చేద్దా"మని ఈ సభలో చెప్పుకొచ్చారు. ఈ తూచ్ మంత్రాన్ని ఆయన ఆవిర్భావ సభలో మాత్రమే చెప్పలేదు. ఈ వార్షిక బడ్జెట్‌లో కూడా ఆయన దీన్ని పొందు పరిచారు. కాకపోతే అంకెల్లో చెప్పడం వల్ల సరిగ్గా అర్థం కాలేదు. 'సూపర్ సిక్స్'గా పేర్కొన్న ఆరు అంశాలను ఆయన చెప్పి నట్టుగా అమలు చేస్తే 70 వేల కోట్ల పైచిలుకు నిధులు అవసరమవుతాయని అంచనా. అయితే బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం 17 వేల కోట్లు మాత్రమే చూపెట్టారు. కేటాయింపు చూపినంత మాత్రాన అమలు చేస్తారని అర్థం కాదు. గత బడ్జెట్‌లో కూడా 'తల్లికి వందనం', 'అన్నదాతా సుఖీభవ' పథకాలకు అరకొర కేటాయింపులు చూపెట్టారు. కానీ,అందులో అణా పైసలు కూడా ఖర్చుపెట్టలేదన్నది జనం అనుభవంలోకి వచ్చిన సత్యం.మొన్నటి మంగళవారం జోలెతో పాడుకున్న వేలంతో కలిపి తొమ్మిదిన్నర మాసాల్లో బాబు సర్కార్ ఒక లక్షా 52 వేల కోట్ల పైచిలుకు అప్పులు చేసి జాతీయ రికార్డును నెలకొల్పింది. ప్రభుత్వం నేరుగా చేసిన అప్పు 98,088 కోట్లయితే, ష్యూరిటీ సంతకం పెట్టి కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పు 23,700 కోట్లు, ఇక రాజధాని పేరుతో ఇప్పటివరకు చేసిన అప్పు 31,000 కోట్లు. వెరసి 1,52,788 కోట్లు. ఇంతటి జగదేక అప్పారావు ప్రభుత్వం జగన్ సర్కార్‌ను అప్పులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేయబూనడాన్ని దాష్టీకం అనాలో, దగుల్బాజీతనం అనాలో తెలుసుకోవాలి. ఈ అప్పుల చిట్టా వ్యవహారం ఇక ఎంతమాత్రమూ దాచేస్తే దాగేది కాదు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇస్తున్న సమాచారాన్ని బట్టి, కాగ్ రిపోర్టుల ఆధారంగా, బడ్జెట్ పత్రాల సాక్షిగా జనంలోకి వాస్తవాలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం అప్పుల కుప్ప చేసిందన్న ప్రచారాన్ని ఇప్పుడెవ్వరూ నమ్మడం లేదు. జగన్ ప్రభుత్వ హయాంలో విధ్వంసం జరిగిందనే మాట చంద్రబాబుకు ఊతపదంగా మారింది. చివరికి కలెక్టర్ల సమావేశంలో కూడా 'గత ప్రభుత్వం విధ్వంసం చేసింద'ని మాట్లా డారు. ఇలా కలెక్టర్ల సమావేశాన్ని రాజకీయాలకు వాడుకున్న ముఖ్యమంత్రి ఈయన తప్ప మరొకరు ఉండకపోవచ్చు. తాను చెప్పిందే వేదం, తన పచ్చ కోడి కూస్తేనే సమాచారం తెలిసేది అనే భ్రమల్లోంచి ఆయనింకా బయటపడలేదు. పదేపదే అబద్ధాన్ని వల్లెవేస్తే అది నిజమైపోతుందనే పాతకాలపు గోబెల్స్ థియరీని పట్టుకొని వేళ్లాడుతున్నారు.

# పెను ఉత్పాతం

భూమిని గురించి చెబుతూ ప్రఖ్యాత కవి దేవిప్రియ అది 'మధ్యమధ్యలో మతిభ్రమించే/ మమతానురాగాల మాతృమూర్తి' అంటారు. సకల సంపదలకూ పుట్టిల్లయిన నేలతల్లి ఎందుకనో ఆగ్రహించింది. శుక్రవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపాల పరంపర మయన్మార్, థాయ్‌లాండ్‌లను తీవ్రంగా దెబ్బతీయగా... మయన్మార్ ఇరుగు పొరుగు నున్న భారత్, చైనాలను భూప్రకంపనలు వణికించాయి. ఈశాన్య భారత్, బెంగాల్, ఢిల్లీ తదితర చోట్ల ప్రకంపనలు కనబడగా, చైనాలో యునాన్, సిచువాన్ ప్రాంతాలు దీని బారినపడ్డాయి. ఈ భూప్రళయం ఒక్కసారిగా జనజీవనాన్ని తలకిందులు చేసింది. మృతులెందరన్న లెక్క వెంటనే తేలడం కష్టం. ఎందుకంటే కోటి 70 లక్షల జనాభాగల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఆకాశా న్నంటే భవనాలు చాలా వున్నాయి. వాటిల్లో అనేకం నేలమట్టమయ్యాయి. వేలాదిమంది ఇరుక్కు పోయారు. వర్తక, వాణిజ్య, ఉత్పాదక కార్యకలాపాలు ముమ్మరంగా సాగే వేళ భూకంపం రావటం ప్రాణనష్టాన్ని పెంచివుండొచ్చన్న అంచనాలున్నాయి. మయన్మార్‌లో సైనిక పాలనవల్ల పరిస్థితి తీవ్రత తెలియటం లేదంటున్నారు. అయితే భూకంప కేంద్రం ఆ దేశంలోని రెండో పెద్ద నగరమైన మాండలేకు సమీపంలో వుండటం, భూగర్భంలో 20%-% 30 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభ వించటాన్నిబట్టి నష్టం ఎక్కువుంటుందన్నది భూభౌతిక శాస్త్రవేత్తల అంచనా. నిరంతర ఘర్షణలతో అట్టుడుకుతున్న ఆ దేశంలో ఇప్పటికే 30 లక్షలమంది కొంపా గోడూ వదిలి అత్యంత దుర్భరమైన స్థితిలో బతుకీడుస్తున్నారు. ఒక్కో పట్టణం ఒక్కో సాయుధ ముఠా గుప్పిట్లో వుంది. ఇవిగాక సైన్యం అడపా దడపా వైమానిక దాడులు చేస్తోంది. ఈ భూకంపం ఆ దేశ జనాభాలో మూడోవంతుమందిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం వున్నదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. మిగిలిన వైపరీత్యాలు విరుచుకుపడే ముందు ఏదో రకమైన సూచనలందిస్తాయి. జాగ్రత్త పడటానికి కాస్తయినా వ్యవధినిస్తాయి. కానీ భూకంపాలు చెప్పా పెట్టకుండా విరుచుకుపడతాయి. రెప్పపాటులో సర్వం శిథిలాల కుప్పగా మారుతుంది. అపార ప్రాణనష్టం వుంటుంది. తప్పించు కున్నవారిని సైతం తీవ్ర భయోత్పాతం వెన్నాడుతుంది. భూమి లోలోతు పొరల్లో అనునిత్యం మార్పులు సంభవిస్తూనే వుంటాయి. భూభౌతిక శాస్త్రవేత్తలు చెబుతున్నదాన్నిబట్టి భూగర్భం ఏడు పలకలుగా విడివడి వుంటుంది. వీటిల్లో వచ్చే కదలికలూ, అవి తీసుకొచ్చే రాపిడులూ పర్యవసానంగా ఆకస్మికంగా శక్తి విడుదలవుతుంటుంది. ఆ శక్తి తరంగాల రూపంలో భూ ఉపరితలానికి చేరుతుంది. అది భూకంపం రూపంలో వ్యక్తమవుతుంది. భూకంపం మనిషి జ్ఞానాన్ని పరిహసించే ప్రకృతి విపత్తు. ఖగోళంలో మానవుడు సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదు. అక్కడ జరిగే పరిశోధనలు అన్నీ ఇన్నీ కాదు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 2018లో ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ నిరుడు డిసెంబర్ 24న సూర్యుడి ఉపరితలానికి 60 లక్షల కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించింది. ఇది అత్యంత సమీపం వరకూ వెళ్లినట్టు లెక్క. కానీ కాళ్లకింద పరుచుకున్న భూమి లోలోతు పొరల్లో ఏం జరుగుతున్నదో ఆరా తీయటంలో వైఫల్యాలే ఎదురవుతున్నాయి. భూకంపాలపై సాగుతున్న పరిశోధనలు గతంతో పోలిస్తే ఎంతో కొంత ప్రగతి సాధించాయనే చెప్పాలి. ఫలానాచోట భూకంపం రావొచ్చని చెప్ప గలిగే స్థాయి వచ్చింది. కానీ అది నిర్దిష్టంగా ఎప్పుడు, ఎక్కడ వస్తుందో చెప్పటం మటుకు సాధ్యం కావటం లేదు. ఏడెనిమిదేళ్ల క్రితం దక్షిణ కాలిఫోర్నియా, దక్షిణమధ్య అలస్కా ప్రాంతాల్లో చాలా తక్కువస్థాయి ప్రకంపనలు నమోదైనప్పుడు భూ పొరల్లో ఏదో జరుగుతున్నదని, భూకంపం వచ్చే ప్రమాదమున్నదని శాస్త్రవేత్తలు ఊహించారు. ఆ తర్వాత ఉత్పాతం చోటుచేసుకుంది. అయితే సంభావ్యతను 85 శాతం వరకూ ఊహించవచ్చని, నిర్దిష్ట సమయాన్ని చెప్పటం అసాధ్యమనిఅంటున్నారు. ఇందులో చిక్కేమంటే... ముందే చెబితే జనం భయాందోళనల్లో కాలం వెళ్లదీస్తారు. ఆర్థిక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆ తర్వాత అంచనాలు తప్పితే అనవసర భయాందోళనలు సృష్టించారని శాస్త్రవేత్తలను తప్పుబడతారు.

## పెనుకొండ పట్టణంలో ఓపెన్ జిమ్ ను
## ప్రారంభించిన మంత్రి సవితమ్మ



పెనుకొండ పట్టణంలోని జూనియర్ కళాశాల నందు రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి సమాజంలో ఈ ఉరుకుల పరుగుల జీవితంలో శరీర ధాదుర్యం లేక అనేక అనారోగ్య సమస్యలకు గురైవుతున్నారు.ఆరోగ్యానికి వ్యాయామం అవసరం అని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజల ఆర్యోగ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. త్వరలో మరికొన్ని చోట్ల ఇలాంటి జిమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో జిమ్ ఏర్పాటు చేస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం లోని అన్ని స్కాములను ఒక్కొక్కటిగా వెలికి తీస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప మున్సిపల్ కమిషనర్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ముఖ్యమంత్రి గారి పర్యటనకు ముందుస్తు భద్రత ఏర్పాట్లు
## పరిశీలించిన......జిల్లా ఎస్పి శ్రీ కెవి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్.



శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నెల 26 తేదీన శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం బుడగాట్లపాలెం గ్రామం నకు రానున్న నేపథ్యంలో పర్యటన ప్రదేశం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్, సభ వేదిక,వాహనాల పార్కింగ్, లబ్ధిదారులు కలయక, కాన్వాయ్ రూట్ మ్యాప్, సిబ్బంది కేటాయింపు, తదితర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులు తో కలిసి బుధవారం ఉదయం పర్యవేక్షించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నిర్వహించనున్న సభ సమావేశం వద్ద బందోబస్తు, భద్రత పరమైన ఏర్పాట్లపై సెక్టర్ వారి ఇన్ ఛార్జ్ పోలీసు అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి గారు రానున్న నేపథ్యంలో ఎటువంటి ఆటంకం అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని,వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, పటిష్టమైన భద్రత, బందోబస్తు కేటాయిస్తూ అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి ఆటంకం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. పరిశీలనలో అదనపు ఎస్పీలు పి.శ్రీనివాస రావు, కెవి రమణ,డిఎస్పీలు వివేకా ఆనంద్,వి.వెంకట అప్పరావు, ప్రసాద్ రావు శేషాద్రి , సీఐలు,ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.



## పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్
### - లైన్స్ క్లబ్ మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం.శివతేజ



శ్రీకాకుళం: పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్ అని, పుస్తకాలు చదవడం వలన జ్ఞాన సంపదతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం.శివతేజ బుధవారం అన్నారు. జీవితంలో ఎంతో మంది, ఎంతో మంచి స్నేహితులుంటారని, కానీ అందరి స్నేహితుడు పుస్తకమేనన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం మొదటగా 1995 వ సంవత్సరంలో ఏప్రిల్ 23న నిర్వహించార, ప్రపంచ వ్యాప్తంగా యువతకు పుస్తక పఠనం మీద ఆసక్తి కలిగేలా చేయాలని, అందులో ఉన్న ఆనందాన్ని పరిచయం చేయడమే ముఖ్య ఉద్దేశంగా దాన్ని నిర్వహిస్తారన్నారు. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, భాష పరిజ్ఞానం, భాష మీద ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ప్రతీ విద్యార్థి పుస్తక పఠనాన్ని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్ లో ఉన్నత స్థానంలో నిలుస్తారనటంలో సందేహం లేదన్నారు.

## నంద్యాల పట్టణంలో పదవ తరగతి ఫలితాల్లో
## జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన అశ్రత్ భాను








నంద్యాల పట్టణంలో దంత వైద్యులు రఫీ దంపతులకు అశ్రత్ భాను ముద్దుల కూతురు చిన్ననాటి నుంచి విద్యాభ్యాసంలో మంచి ప్రతిభ కనబరుస్తూ 10వ తరగతి లక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యాభ్యాసం చేసింది అశ్రత్ భాను తాను ఎలాగైనా మంచి మార్కులతో పాస్ అవ్వాలని పట్టుదలతో చదివింది అధ్యాపకులు ప్రోత్సాహంతో అద్భుత ప్రతిభ కనబరిచి పదవ తరగతిలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించి ఔరా అనిపించుకుంది.పలువురు అశ్రత్ భానును అభినందించారు.

## 25 సంవత్సరంలో 10వ తరగతి
## ఫలితాల్లో నారాయణ స్కూల్ ప్రథమ స్థానం

శ్రీ సత్య జిల్లా కొత్తచెరువు మండలంలో ప్రతిమ స్థానంలో నిలిచిన నారాయణ పాఠశాల.




కొత్తచెరువు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలంలోని 2025 వ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు 56 మంది హాజరుకాగా 100% ఉత్తీర్ణత సాధించి 590 మార్కులతో ప్రథమ స్థానంలో అమృత వర్షిని 580 కి పైగా 9 మందికి 500 కు పైగా 41 మంది కి ఉత్తీర్ణత సాధించారు విద్యార్థులు మార్కుల సాధించడానికి కృషి చేసిన ఏజిఎం రమేష్ బాబు ప్రిన్సిపాల్ గురు ప్రసాద్ అకాడమిక్ విశ్వనాథ ఏవో రామ్మూర్తి పదవ తరగతి ఇంచార్జ్ ముత్యాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారు

## సత్తా చాటిన మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల
## విద్యార్థులు.. హెడ్మాస్టర్ మేరీ వర కుమారి.



ధర్మవరం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ సత్తాను చాటడం జరిగిందని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 80 మంది పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ఇందులో పి.సహస్ర 576 మార్కులు, ఎన్. భవిత 574 మార్కులు, బి. సిరి చందన 569 మార్కులు రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా 500 మార్కులకు పైగా 14 మంది విద్యార్థులు తేవడం జరిగిందని తెలిపారు. దీంతో మా పాఠశాల 73 శాతము సాధించడం జరిగిందన్నారు. తదుపరి ఉత్తీర్ణత చెందిన, ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ అందరూ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్ని శాఖల సమన్వయంతో శ్రీశ్రీశ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవం

### జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు






శ్రీకాకుళం **(ప్రజా సమాచార్) ఏప్రిల్ 23:** అన్ని శాఖలు సమన్వయంతో శ్రీశ్రీశ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవం ఏర్పాట్లపై దృష్టి సారించాలని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీశ్రీశ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవం ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వహించి పండగ ఒక మంచి వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అందులో భాగంగా వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటు, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ కావలసిన చర్యలు చేపట్టాలని, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మునిసిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారని పోలీసు శాఖకు సూచించారు. అలాగే మళ్ళీ ఇంకోసారి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో సిరిమాను ఉత్సవం కమిటీ అధ్యక్షులు డి.పి.దేవ్ మాట్లాడుతూ పాత శ్రీకాకుళం లో గత 50 సంవత్సరాల పైబడి పూర్వీకులు నుండి వస్తున్న ఆచార వ్యవహారిక కార్యక్రమం ఈ సిరిమాను ఉత్సవాలు అని, 1985, 1995, 2005, 2015 సంవత్సరాలలో ఉత్సవాలు జరిగాయిని ప్రస్తుతం జరుగుతున్న 2025 సిరిమాను ఉత్సవం తే.6-5-25 తేదీన ప్రారంభించి తే. 10-6-25 తేదీన ముగింపు కార్యక్రమం గా సిరిమానుల అనుపు ఉత్సవం జరుగుతుందని తెలియజాస్తూ. పాత శ్రీకాకుళం లో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారు,, నక్క వీధిలో వెలసియన్న నూకాలమ్మ అమ్మవారు, సంతోషి మాత జంక్షన్ వద్ద ఉన్న దుర్గమ్మ అమ్మవారు, మావూరు వీధిలో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, కొత్తపేట వద్ద ఉన్న సన్నాల పోలమ్మ అమ్మవార్లకు పూజా కార్యక్రమాలుగా ఈ సిరిమాను ఉత్సవాలు 36 రోజులు జరుగుతాయి అని తెలిపారు. ఈ సిరిమాను ఉత్సవం జిల్లా పరిషత్ నుండి దేశెల్ల వీధి, నక్క వీధి, దండి వీధి, సంతోషి మాతా జంక్షన్, మావూరు వీధి, కలక్టర్ బంగ్లా, హరిజన వీధి, బాదుర్లపేట, కొత్తపేట,కునుకుపేట వరకు వెళ్లి తిరిగి కుందనపుపేట మీదుగా జిల్లా పరిషత్ జంక్షన్ కు చేరుకుంటుంది. సిరిమాను ఊరేగింపు జరిగే ప్రాంతం సుమారు 2 1/2 %ఖఎ% పైగా సాగుతుందని. ఉత్సవ కార్యక్రమాలు తిలకించడానికి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. చివరి అనుపు నాడు రెండు సిరిమానుల ఊరేగింపు చిన్న చిన్న వేషాలు, గరిడి, బ్యాండ్, మేళ తాళాలతో అమ్మవార్ల ఊరేగింపు సుమారు 1/2 కిమి. దూరం మొత్తం సంబరం సాగుతుంది. విభిన్నమైన వ్యక్తుల సమూహాల నడుమ జరిగే కార్యక్రమం కాబట్టి ముఖ్యంగా లా %ఉ% ఆర్డర్, ప్రతి రోజు శానిటేషన్ లాంటి కార్యక్రమాలు నిమిత్తం అధికారుల సహాయం, సహకారం అత్యంత అవసరం ఉంటుందని సగౌరవంగా అధికారులకు సిరిమాను కమిటీ తెలియజేసింది. ఈ సమావేశంలో కెఆర్సి ప్రత్యేక ఉపకారకర్టర్ పద్మావతి, మండల రెవెన్యూ అధికారి గణపతిరావు, ఇరిగేషన్, రెవిన్యూ, దేవాదాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు డిపి దేవ్, ఎల్ రామలింగేశ్వర స్వామి, మావూరు శేఖర్, నక్క శంకర రావు, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజి దేవ్, దేశెల్ల గోవింద మల్లిబాబు, ముప్పన శ్రీనివాస రావు, గుంటముక్కల పాపారావు, మింగ్రాన రమేష్, అదపాక రాంబాబు, దాసరి తిరుమలరావు, సన్యాసి, సాదు గణేష్, గెంజి తాతారావు, గంగు

# 2025 జూన్ నాటికి సుజల స్రవంతికి గోదావరి జలాలు

### మంత్రి రామానాయుడు ధీమా




శ్రీకాకుళం, **(ప్రజా సమాచార్) ఏప్రిల్ 23:** ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, 2025 జూన్ నాటికి గోదావరి వరద జలాలను ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం, వారి ఐదేళ్ల బడ్జెట్లో సాగునీటి రంగానికి కేవలం రూ.32 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పాలనలో 2014-19 మధ్య రూ.70 వేల కోట్లు కేటాయించామని, తాము అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల్లోనే రూ.35 వేల కోట్లు ఇచ్చామని వివరించారు.

**వంశధార పై ప్రత్యేక దృష్టి:**

వంశధార ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. హీరమండలం రిజర్వాయర్ను పూర్తి సామర్థ్యానికి నింపేందుకు చర్యలు తీసుకుంటామని, గొట్ట బ్యారేజీ ఆధునీకీకరణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. మదన గోపాల సాగరం, మహేంద్ర తనయ ఆఫ్షోర్ ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని, వంశధార-నాగావళి నదుల అనుసంధాన పనులను వేగవంతం చేస్తామని ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు వేచి చూడకుండా లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీరు అందించడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇదే జిల్లాకు అప్పట్లో పని చేసిన ముగ్గురు మంత్రులు, ఒక శాసనసభాపతి కూడా ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. టెండర్ల దశలో ఆగిపోయిన అన్ని ప్రాజెక్టులకు టెండర్లు పిలుస్తున్నామని, లస్కర్లకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిని తాము చక్కదిద్దామని చెప్పారు. జలవనరుల శాఖ ఉద్యోగులకు పదోన్నతులు, ఇంక్రిమెంట్లు లేకపోవడంతో వారిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిందని, తాము వచ్చిన వెంటనే అన్ని సమస్యలను పరిష్కరించామని తెలిపారు. నేరడి అంతర్రాష్ట్ర జలవివాదాలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తూనే, ఎత్తిపోతల పథకాల ద్వారా ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు వెల్లడించారు. 25 శాతం పనులు కూడా పూర్తి చేయని టెండర్లను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆదేశించినా, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను మాత్రం

## అటవీ భూమిని ఆక్రమించిన వైసీపీ నేతపై చర్యలు తీసుకోండి
### అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు



తలుపుల : శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపులకు చెందిన వైసిపి ఎంపీటీసీ కుమారుడు అటవీ ప్రాంతాన్ని అధికారుల అండతో ఆక్రమించారు. అటవీ ప్రాంతాన్ని వైసీపీ నాయకుల దగ్గర నుండి విడిపించాలని టిడిపి నాయకులు అటవీశాఖ అధికారికి వినతి పత్రం అందించారు. కదిరి - తలుపుల రహదారి పక్కనే, అనునిత్యం జన సంచారం వున్న అదవి ప్రాంతాన్ని ఆక్రమించిన అధికారులు అంటి ముట్టనట్లు ఉన్నారు అని, కంటికి కనబడని ఇంకా దీని వెనకాల ఎవరు ఆస్తం ఉంది వైసీపీ ప్రభుత్వంలో అటవీ ప్రాంతాన్ని ఆక్రమించిన పట్టించుకోని ప్రభుత్వాధికారులు వెంటనే అడవి ప్రాంతాన్ని తిరిగి అప్పగించేలా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ వైసీపీ నాకిన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టిడిపి నాయకులు ఆటవిశాఖ అధికారికి వినత పత్రం అందించారు. అతి త్వరగా చట్టపరమైన చర్యలు తీసుకొని యెడల, పై అధికారుల దృష్టికి తీసుకు పోతనమని అధికారులకు తెలిపారు. అటవీ ప్రాంత భూమిని అటవీ పరిసర ప్రాంతాలకు అప్పగించకపోతే మేము ఎటువంటి చర్యల కైనా పాల్పడుతామని టిడిపి నాయకులు తెలిపారు. అటవీ ప్రాంతం ఆక్రమణ పై తగిన న్యాయం అతి త్వరలో చేయాలని తలుపుల మండలం వాసులు అధికారులకు తెలియజేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేకమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని పాపాన పోలేదని ఇప్పుడైనా తగిన న్యాయం చేసి ప్రభుత్వ అటవీ భూమికి న్యాయం జరిగేలా చూస్తారని అధికారులు కోరినట్లు తెలిపారు.

## డోన్ క్రిష్టియన్ సమైక్య నూతన కమిటీ ఎన్నిక



నంద్యాల జిల్లా డోన్: డోన్ పట్టణంలో సమైక్య క్రైస్తవ మైనారిటీ సంఘం ఎన్నికలు నిర్వహించరు డోన్ పట్టణంలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ లో బుధవారం రోజున సమైక్య క్రైస్తవ మైనారిటీ సంఘం ఎన్నికలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 52 చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు హాజరయ్యారు. మోరియా చర్చి పాస్టర్ చరణ్ కుమార్ ఆధ్వర్యంలో, ప్రముఖ క్రైస్తవ నేత జాకబ్ పాల్ కుమారుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఓటింగ్ విధానంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో, నూతన కమిటీ సభ్యులు అత్యధిక మెజారిటీతో ఎన్నుకోబడ్డారు. బిషప్ డాక్టర్ డానియల్ పాల్ కమిటీ చైర్మన్గా, జాకబ్ పాల్ ప్రెసిడెంట్గా, రాజశేఖర్ సెక్రటరీగా, చిట్టెం బాబు ట్రెజరర్గా బాధ్యతలు చేపట్టారు.ఎన్నిక అనంతరం, నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, మా మీద చూపిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ. ఈ సంఘం కోసం మేము పూర్తి నిబద్ధతతో సేవ చేస్తామని తెలిపారు. ఈ కమిటీ ద్వారా స్థానిక క్రైస్తవ సమాజ అభివృద్ధి, ఐక్యత, మరియు సేవా దృక్పథం మరింత బలపడే విధంగా, సంఘం అభ్యున్నతి దిశగా ముందడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, సమావేశానికి హాజరైన అన్ని చర్చిల పాస్టర్లకు, సంఘ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జమ్ము కాశ్మీర్ లో ఉగ్రదాడి
## పిరికిపందల చర్య: గార్లపాటి మద్దిలేటి స్వామి



నంద్యాల జిల్లాడోన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకోవాలి జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి హేయమైన పిరికిపందల చర్య అని కాంగ్రెస్ పార్టీ డోన్ అసెంబ్లీ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్, స్పోక్స్ పర్సన్ ఎమ్ జయరాముడు, డిసిసి ప్రధాన కార్యదర్శి వి రాజశేఖర్ లు ఒక ప్రకటనలో ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తీవ్రంగా మనసు కలిచి వేసిందని,. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా నిలబడాలి. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## కాశ్మీర్ పెహల్గాంలో ఉగ్రవాద దాడిలో 28 మంది
## అమాయకపు పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరం.
## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి




ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలతో కలిసి ఈ రోజు ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం సమీపంలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా ముఖంగా మధుసూదన రెడ్డి మాట్లాడుతూ పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులైన 28 మంది పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని ఈ దాడిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఉగ్రవాదులు దమ్ము,ధైర్యం ఉంటే ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఇలా మారువేషంలో వచ్చి దాడులు చేయడం పిరికి పందుల చర్యని భారతదేశం ఒక్కసారి యుద్ధం ప్రకటిస్తే భారతీయ సైన్యం కచ్చితంగా వారిని అంతం చేస్తుందని పేర్కొన్నారు.

## శ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి 4వ వార్షికోత్సవ కార్యక్రమంలో
## పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



నార్పల : సింగనమల నియోజకవర్గం నార్పల మండలం బి పప్పూరు గ్రామం లో శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం 4వ వార్షికోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ , టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు స్వామి వారిని దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించి,అక్కడ అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం ఆ గ్రామం లో అభివృద్ధి పనులు చేయుటకు తమ వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. అలాగే నిర్మాణం లో ఉన్న శివాలయన్ని సందర్శించి అక్కడ కమిటీ హాలు నిర్మిస్తుచుటకు కృషి చేస్తామన్నారు. ఆలం నరసానాయుడు మాట్లాడుతూ గ్రామస్తులు పిలుపు మేరకు అంబికా లక్ష్మి నారాయణ వచ్చి ఇచ్చిన హామీ నెరవేరుస్తానని చెప్పడం తో హర్ష%శీ% వ్యక్తం చేసారు.మరియు నార్పల మండలం లోని గ్రామాలు అభివృద్ధి కొరకు అంబికా లక్ష్మీనారాయణ గూగూడు గ్రామాన్ని దత్తకు తీసుకోని గ్రామం లో ని జంట ఆలయాలు శ్రీ శ్రీ కుళ్లాయిస్వామి,ఆంజినేయస్వామి ఆలయాలను అభివృద్ధి చేస్తాన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టు రంగారెడ్డి,రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేశ్వరనాయుడు, మండల పార్టీ కన్వీనర్ ఎర్రినాగప్ప,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ తలారి కుళ్లాయప్ప,క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మి నారాయణ,రాఘవనాయుడు,లక్ష్మి నాయుడు,తిప్పన్న,జాఫర్,రాజన్న పప్పూరు గ్రామ నాయకులు సత్తి, సుధాకర్,గుత్తా నాయుడు, సంజీవ్,తిరుపతి నాయుడు, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com